# నివాస్ న్యూస్

తెలుగు దిన పత్రిక

సంపుటి : 01 సంచిక : 392 ఎడిటర్ : బజ్జుర్ల శ్రీనివాస్, ప్రకాష్ జాదవ్, బుధవారం.11.06.2025 పేజీలు :6 వెల : రూ.4



## రిపోర్టర్లు కావలెను

నివాస్ న్యూస్ దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణ, ఆధ్రప్రదేశ్ రాష్ట్రాలలో అన్ని జిల్లాల వారీగా స్టాఫ్ క్రైమ్ రిపోర్టర్లు నియోజక వకవర్గాల వారీగా ఆర్ సి ఇన్‌చార్జిలు మరియు రిపోర్టర్లు కావలెను

ఫోన్ నెంబర్ : 8099995078
97058 52875

## నివాస్ న్యూస్ డిజిటల్ పేపర్ కోసం స్కాన్ చేయండి


## మరో కొత్త పథకం ప్రవేశపెట్టనున్న రేవంత్ ప్రభుత్వం



హైదరాబాద్ నివాస్ న్యూస్ జూన్ 10

తెలంగాణలో 'బాల భరోసా' పేరుతో మరో కొత్త పథకం ఈ పథకం ద్వారా ఐదేళ్ల లోపు చిన్నారులకు అన్ని రకాల వైద్య పరీక్షలు ఉంటాయని తెలిపిన మంత్రి సీతక్క అవసరమైతే ఉచితంగా శస్త్రచికిత్సలు చేయబడతాయని వెల్లడి సచివాలయంలో నిన్న జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్‌లో వివరించిన మంత్రి సీతక్క.

## స్వర్ణాంధ్ర-2047 పారిశ్రామిక అభివృద్ధిలో భాగంగా టాస్క్ ఫోర్స్ ఏర్పాటు


8 మంది సభ్యులతో టాస్క్ ఫోర్స్ ఏర్పాటు
టాస్క్ ఫోర్స్ చైర్పర్సన్ గా సీఎం చంద్రబాబు
కో చైర్పర్సన్ గా టాటా సన్స్ చంద్రశేఖరన్




ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ జూన్ 10

సభ్యులుగా ఏపీ సీఎస్, సీఐఐ డీజీ చంద్రజిత్ బెనర్జీ, అపోలో హాస్పిటల్ వైస్ చైర్పర్సన్ ప్రీతారెడ్డి, సుచిత్ర ఎల్లా, ప్రొఫెసర్ రాజారెడ్డి, జి.ఎం.ఆర్ సతీష్ రెడ్డి, / చైర్మన్ సుబ్రమణ్యన్, టీవీఎస్ మోటార్స్ చైర్మన్ వేణు శ్రీనివాస్??

## హైదరాబాద్ ఎస్.బి ఐ తో తెలంగాణ ప్రభుత్వం ఒప్పందం




హైదరాబాద్ నివాస్ న్యూస్ జూన్ 10

విద్యుత్ శాఖ ఉద్యోగులకు ప్రమాద బీమా కోసం ఒప్పందం. డిప్యూటీ సీఎం భట్టి సమక్షంలో ఒప్పందం. రూ.కోటి ఇన్సూరెన్స్ చేయిస్తున్నాం. ఇది ఉద్యోగుల్లో ధైర్యాన్ని, నమ్మకాన్ని పెంచుతుంది. ప్రజలకు ఉపయోగపడే పెద్ద శాఖ ఇది. – భట్టి విక్రమార్క

## ఆషాఢ బోనాలపై తెలంగాణ మంత్రుల రివ్యూ




హైదరాబాద్ నివాస్ న్యూస్ జూన్ 10

రాష్ట్ర పండుగగా బోనాలు ఘనంగా నిర్వహించాలని ఆదేశాలు బోనాల నిర్వహణకు ఇప్పటివరకు రూ.20 కోట్లు విడుదల ఎలాంటి లోటు లేకుండా ఏర్పాట్లు చేయాలని మంత్రులు పొన్నం ప్రభాకర్, కొండా సురేఖ సూచనలు

## గద్దర్ అవార్డుల మొమెంటో విడుదల చేసిన తెలంగాణ ప్రభుత్వం

గద్దర్ ను గుర్తు చేసేలా సినీ అవార్డుల జ్ఞాపిక
జ్ఞాపికను విడుదల చేసిన తెలంగాణ సర్కార్
ఈ నెల 14న గద్దర్ అవార్డుల ప్రధానోత్సవం
హజరుకానున్న సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క

హైదరాబాద్ నివాస్ న్యూస్ జూన్ 10




దశాబ్దకాలం తర్వాత తెలంగాణ ప్రభుత్వం గద్దర్ పేరుతో సినిమా అవార్డులను ప్రకటించిన విషయం విదితమే. గద్దర్ అవార్డుల విజేతలను ఇదివరకే ప్రకటించిన ప్రభుత్వం, ఈ నెల 14న హైటెక్స్ వేదికగా అవార్డుల ప్రధానోత్సవ వేడుకను అంగరంగ వైభవంగా నిర్వహించేందుకు సన్నాహాలు చేస్తోంది. ఈ నేపథ్యంలో గద్దర్ అవార్డుల జ్ఞాపికను ప్రభుత్వం తాజాగా విడుదల చేసింది. జ్ఞాపికలో చేతికి రీల్ చుట్టుకున్నట్లుగా ఉండి, పైన చేతిలో డప్పు పట్టుకున్నట్లుగా, ఆ డప్పు మీద తెలంగాణ రాష్ట్ర చిహ్నాన్ని ముద్రించారు. గద్దర్ గుర్తింపుగా డప్పును ముద్రించినట్లు తెలుస్తోంది. తెలంగాణ ఫిల్మ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్, సినిమాటోగ్రఫీ శాఖ సంయుక్తంగా దీన్ని రూపొందించాయి 14వ తేదీన జరగనున్న గద్దర్ అవార్డుల ప్రధానోత్సవానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, సినిమాటోగ్రఫీ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, తెలుగు సినీ పరిశ్రమ ప్రముఖులు హాజరుకానున్నారు. ముఖ్యమంత్రి చేతుల మీదుగా అవార్డు విజేతలకు జ్ఞాపికలను అందజేస్తారు. ఈ వేడుక కోసం నగరంలోని పలు ప్రాంతాల్లో హోర్డింగ్‌లను ఏర్పాటు చేయనున్నారు.

## తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీలో 96 మంది నేతలకు చోటు!

హైదరాబాద్ నిబాస్ న్యూస్ జూన్ 10



కాంగ్రెస్ అధిష్ఠానం కీలక నిర్ణయం తీసుకుంది 96 మంది నేతలకు తెలంగాణ కాంగ్రెస్ కమిటీలో కీలక పదవులు అప్పగిస్తూ హై కమాండ్ నిర్ణయం తీసు కుంది, ఇటీవల టీపీసీసీ లో ఐదు కమిటీలను ప్రకటిం చిన ఏఐసీసీ తాజాగా 27 మంది నేతలకుఆ పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులుగా, 96 మందికి టీపీసీసీలో ప్రధాన కార్యదర్శిగా అవకాశం కల్పించింది.. ప్రస్తుతం ఢిల్లీ పర్యటనలో ఉన్న సీఎం రేవంత్‌రెడ్డి.. కొత్త మంత్రులకు శాఖల కేటాయింపుతో పాటు అసంతృప్తులపై కూడా అధిష్ఠానంతో చర్చలు జరుపుతున్నారు. ఇప్పటికే కేసీ వేణుగోపాల్‌తో భేటీ అయిన రేవంత్‌రెడ్డి..ఇవాళ ఏఐసీసీ అధ్యక్షుడు ఖర్గేతో పాటు పార్టీ అగ్రనేత రాహు ల్‌గాంధీతో సమాలోచనలు చేయనున్నారు. ప్రభుత్వ పాలన, పథకాల అమలుతో పాటు పార్టీ పరిస్థితులు, సంస్థగత ఎన్ని కలో అనుసరించా ల్సిన వ్యూహాలపై అధిష్టానంతో చర్చలు జరపనున్నారు.. కార్యవర్గంలో ఒక ఎంపీతో పాటు ఐదుగురు ఎమ్మెల్యే లు, ఇద్దరు ఎమ్మెల్సీలకు అవకాశం కల్పించింది అధిష్ఠానం. టీపీసీసీ ఉపాధ్యక్షులుగా ఎంపీ రఘువీర్‌రెడ్డి, ఎమ్మెల్యేలు నాయిని రాజేందర్‌రెడ్డి, వంశీకృష్ణతో పాటు ఎమ్మెల్సీలు బల్మూరి వెంకట్, బసవరాజు సార య్యకు స్థానం కల్పించింది. జనరల్ సెక్రెటరీలుగా ఎమ్మెల్యేలు వెడ్మ బొజ్జు, పర్నికారెడ్డి, మట్టా రాగమయికు అవకాశం లభించింది. టీపీసీసీ ఉపాధ్యక్షులు, ప్రధాన కార్యదర్శుల పదవుల్లో సామాజిక న్యాయానికి, మహిళలకు అధిక ప్రాధాన్యత ఇచ్చింది కాంగ్రెస్ పార్టీ. 27 మంది ఉపాధ్యక్షులలో బీసీలకు 8, ఎస్సీలకు 5, ఎస్టీలకు 2, ముస్లింలకు 3 పదవులు కేటాయించారు. వీటిలో 67 శాతం ఎస్సీ, ఎస్టీ, బీసి, మైనారిటీలకు ఇచ్చారు. అలాగే 69 ప్రధా న కార్యదర్శి పదవులలో బీసీలకు అత్యధికంగా 26, ఎస్సీలకు 9, ఎస్టీలకు 4, ముస్లింలకు 8 పదవులు ఇచ్చారు. వర్కింగ్ ప్రెసిడెంట్ల లిస్ట్‌పై కూడా త్వరలోనే క్లారిటీ వచ్చే అవకాశం కనిపిస్తోంది.

## రాహుల్ గాంధీతో సీఎం రేవంత్ రెడ్డి భేటీ

ఢిల్లీ/హైదరాబాద్ నివాస్ న్యూస్ జూన్ 10



ఢిల్లీలో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పర్యటన కొనసాగుతోంది. కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లిఖార్జున ఖర్గే, రాహుల్ గాంధీలతో తాజాగా సీఎం రేవంత్ భేటీ అయ్యారు. కొత్త మంత్రుల శాఖల కేటాయింపుపై చర్చిస్తున్నారు. కాగా, కొత్తగా రాష్ట్ర మంత్రివర్గంలోకి చెన్నూరు ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి, ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్, మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి చేరిన విషయం తెలిసిందే. వీరికి ఏ శాఖలు ఇవ్వబోతున్నారు?.. అనేది ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది. సీఎం దగ్గర శాఖలు కేటాయిస్తారా?. ఇతర మంత్రులకు తగ్గించి.. ఈ ముగ్గురికి కేటాయిస్తారా అన్నది సస్పెన్స్‌గా మారింది. దీనికి మరికొన్ని గంటల్లో తెరపడే అవకాశం ఉంది. దీనిపై చర్చించేందుకు సీఎం రేవంత్ రెడ్డి హైకమాండ్ పెద్దలతో భేటీ అవుతున్నారు.

## నూతన మంత్రులకు శాఖల కేటాయింపు ఎప్పుడో?

హైదరాబాద్ నివాస్ న్యూస్ జూన్10

తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి, క్యాబినెట్ విస్తరణ జరిగింది. ఆరు బెర్తులు ఖాళీ ఉండగా..తీవ్ర అడ్డంకులు వడపోత తర్వాత ఒక్క మూడింటిని మాత్రమే ఎట్టకేలకు భర్తీ చేసింది కాంగ్రెస్ అధిష్టానం.

ఇందులో ఒక మాల, ఒక మాదిగ, ఒక బీసీ సామాజిక వర్గానికి చెందిన ఎమ్మెల్యే లకు మంత్రులుగా అవ కాశం కల్పించారు. ప్రమాణ స్వీకారం అయిపోయింది. 24 గంటలు గడిచిపోయిం ది.

ఇంకా కొత్త మంత్రులకు పోర్ట్ ఫోలియోలు కేటాయించలేదు. మామూలుగా అ యితే ఎప్పుడు క్యాబినెట్ ప్రమాణస్వీకారం జరిగిన నాడు సాయంత్రంలోపే మంత్రులకు శాఖల కేటాయింపుపై సీఎంవో నుంచి ప్రకటన వస్తుంది. కానీ ముగ్గురు మంత్రులకు శాఖల అలాట్‌మెంట్‌పై మాత్రం ఇప్పటికీ ఎలాంటి క్లారిటీ రాలేదు.



పైగా మంత్రులకు శాఖల కేటాయింపు కోసం సీఎం రేవంత్‌రెడ్డి ఏకంగా నిన్న ఉదయం ఢిల్లీకి వెళ్లారు ఫలాన శాఖే కావాలని మంత్రులు (మిగతా 2లో)








రాసిన ప్రతి అక్షరం
అద్భుతం కాకపోవచ్చు కాని
ప్రతి అద్భుతాన్ని
ప్రపంచానికి పరిచయం చేసేది
అక్షరం మాత్రమే...!

Prakash jadhav

## మొహర్రం పండుగ ఏరాట్లపై మంత్రి పొన్నం ప్రభాకర్ సమీక్ష



హైదరాబాద్ నివాస్ న్యూస్ జూన్ 10

భద్రత, శానిటేషన్, వాటర్ వర్క్స్, విద్యుత్ తదితర అంశాలపై సమీక్ష సమావేశంలో పాల్గొన్న ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ, వక్ఫ్ బోర్డు చైర్మన్ సయ్యద్ అజ్మతుల్లా హుస్సేనీ, రాజ్యసభ సభ్యులు అనిల్ కుమార్ యాదవ్, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, మైనార్టీ వెల్ఫేర్ సెక్రటరీ అస్మిన్ భాష, ఉన్నతాధికారులు.

## బడుగు బలహీన వర్గాల పిల్లలు చదువుకొనే ప్రభుత్వ బడులను కాపాడుదాం

ముదుమాల పాఠశాల ప్రధానోపాధ్యాయులు దండు శేఖర్



నివాస్ న్యూస్ ప్రతినిధి. నారాయణపేట జిల్లా మక్తల్ నియోజకవర్గ ముదుమాల్ గ్రామం బడిబాట షెడ్యూల్ లో భాగంగా ముదుమాల యందు అంగన్వాడీ కేంద్రాల నుండి అడ్మిషన్లు తీసుకొని, వారి తల్లిదండ్రులను అడిగి అవసరమగు వివరాలు సేకరించనైనది. ఈ సందర్భంగా గ్రామ ప్రజలతో, విద్యార్థుల తల్లిదండ్రులతో, యువకులతో మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల విద్యార్థులు చదువుకొనే ప్రభుత్వ బడులను కాపాడుకునేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని, బడిఈడు వయస్సు గల పిల్లలను ప్రభుత్వ బడిలో జాయిన్ చేసి, వాటి అభివృద్ధికి తోడ్పడాలని పేర్కొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు దండు శేఖర్, ఉపాధ్యాయులు భారతి, రవి కుమార్, ఆస్మా నిషాత్, జ్యోతి, అంగన్వాడీ టీచర్లు కవిత,సునిత, వెంకటేశ్వరమ్మ, దౌలత్ బీ మరియు గ్రామ ప్రజలు, పెద్దలు తదితరులు పాల్గొన్నారు..

## ఖండాంతరాలకు తెలంగాణ బియ్యం ఎగుమతి




హైదరాబాద్ నివాస్ న్యూస్ జూన్ 10

మిగులు ధాన్యాన్ని ప్రపంచ మార్కెట్లో విక్రయించేందుకు సన్నాహకాలు. ఇప్పటికే ఫిలిప్పీన్స్ దేశానికి 8 లక్షల మెట్రిక్ టన్నుల ఎగుమతికి ఒప్పందం. రెండు నెలల క్రితం 12,500 టన్నుల బియ్యం మొదటి విడతగా ఎగుమతి. త్వరలో ఆఫ్రికా, ఆగ్నేయాసియాలో ఉన్న దేశాలతో ఒప్పందాలకు ప్రణాళికలు.

## ఆంజనేయస్వామిని దర్శించుకున్న మంత్రివర్యులు వాకిటి శ్రీహరి.



నివాస్ న్యూస్ ప్రతినిధి

నారాయణపేట జిల్లా మక్తల్ నియోజకవర్గం తెలంగాణ రాష్ట్ర నూతన మంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన మంత్రివర్యులు డా "వాకిటి శ్రీహరి కుటుంబ సమేతంగా నేడు హైద్రాబాద్ ఖర్మాన్ ఘాట్ ఆంజనేయస్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు మంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన తరువాత మొదటిసారిగా ఖర్మన్ ఘాట్ ఆంజనేయస్వామిని దర్శించుకోవడానికి వెళ్లిన మంత్రివర్యులు డాక్టర్ వాకిటి శ్రీహరి కి ఆలయ కమిటీ ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలుకగా దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి మంత్రివర్యులకు తీర్థప్రసాదాలతో పూలమాలతో ఘనంగా సన్మానించడం జరిగింది ఇట్టి కార్యక్రమంలో గౌరవ మంత్రివర్యులతోపాటు మక్తల్ నియోజకవర్గానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు కట్ట సురేష్ కుమార్ గుప్తా చెన్నయ్య సాగర్ పూజా శివ హేమ సుందర్ శివరాంరెడ్డి తదితరులు పాల్గొన్నారు


## రాష్ట్ర ప్రభుత్వ చర్యలతో పల్లెల్లో 'ఉపాధి'కి బాటలు




హైదరాబాద్ నివాస్ న్యూస్ జూన్ 10

ఉపాధి హామీలో గతేడాది కంటే ఈసారి ఎక్కువ పనులు గ్రామీణ ప్రజలకు జీవనోపాధితో పాటు ఆర్థిక చేయూత ఈ పథకంలో పల్లెలను అనుసంధానించేలా పలు పనులు రాష్ట్రవ్యాప్తంగా 12,010 వ్యవసాయ క్షేత్రాలకు రోడ్ల నిర్మాణం 12,247 వేల పశువుల షెడ్లు, 2,598 కిలోమీటర్ల మేర సీసీ రోడ్లు 2024 – 25లో 12.23 కోట్ల పని దినాలు కల్పించిన ప్రభుత్వం

## వర్ధన్నపేట పోలీసుల దౌర్జన్యం



వరంగల్ జిల్లా నివాస్ న్యూస్ జూన్ 10

భార్య బిడ్డలతో వెళ్తున్న వ్యక్తి బైక్, ఫోన్ లాక్కొని అడవిలో వదిలేసిన పోలీసులు వరంగల్ నుండి వర్ధన్నపేటకు బండిపై వెళ్తుండగా ఆపి.. కొట్టి సెల్ ఫోన్, బైక్ లాక్కొని అడవిలో వదిలేశారని ఆరోపిస్తున్న బాధితులు బండి ఆపినప్పటికీ, ఎస్ఐ తన మీద చేయి చేసుకొని దుర్భాషలాడాడని ఆరోపిస్తున్న బాధితుడు మద్యం సేవించాడని ఒప్పుకున్నా కూడా, పిల్లలు ఏడుస్తున్నారు వదిలేయమని ప్రాధేయపడ్డా కూడా ఇష్టం వచ్చినట్టు మాట్లాడి చీకట్లో పిల్లలతో నడి రోడ్డుపై వదిలేశారని ఆరోపిస్తున్న మహిళ తన భర్తను కొట్టి బండిని తీసుకెళ్లి, మమ్మల్ని రోడ్డుపై వదిలేసిన పోలీసుల పట్ల చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్న మహిళ

## ఆన్ లైన్ మ్యాప్స్ చూస్తూ వెళ్లి గాల్లో వేలాడారు!

### యూపీలో మరోసారి ఆన్‌లైన్ మ్యాప్స్ తప్పిదం ఫ్లైవర్‌పై నుంచి పడబోయిన కారు




హైదరాబాద్ నివాస్ న్యూస్ జూన్ 10

నిర్మాణంలో ఉన్న ఫ్లైఓవర్‌పైకి దూసుకెళ్లి వేలాడిన వాహనం సురక్షితంగా బయటపడ్డ కారులోని ప్రయాణికులు ఆన్ లైన్ మ్యాప్స్ వచ్చాక కొత్త ప్రదేశంలో దారి కోసం వెతుక్కునే శ్రమ తప్పింది. వాహనంలోనే మ్యాప్స్ చూస్తూ గమ్యం చేరుకోవచ్చు. అయితే, ఈ మ్యాప్స్ ను గుడ్డిగా నమ్మ వద్దని తాజాగా ఉత్తరప్రదేశ్‌లో జరిగిన ఓ సంఘటన తెలియజేస్తోంది. మ్యాప్ లో గమ్యం ఫీడ్ చేసి, అది చూపించిన మార్గంలో గుడ్డిగా వెళితే ఒక్కోసారి ప్రమాదంలో పడతామని హెచ్చరిస్తోంది. ఉత్తరప్రదేశ్‌లోని మహారాజ్‌గంజ్‌లో ఆన్‌లైన్ మ్యాప్ చూస్తూ డ్రైవర్ కారు నడపడంతో అదికాస్తా నిర్మాణంలో ఉన్న ఫ్లైఓవర్ పైకి తీసుకెళ్లింది. ఫ్లైఓవర్ నిర్మాణం పూర్తి కాకపోవడంతో కారు గాల్లో వేలాడుతూ ఆగిపోయింది. ఈ ఘటన జాతీయ రహదారి 24పై జరిగింది. అదృష్టవశాత్తూ కారులోని వారందరూ సురక్షితంగా బయటపడటంతో పెను ప్రమాదం తప్పింది. కారు డ్రైవర్ ఆన్‌లైన్ మ్యాప్ సూచనలను అనుసరిస్తూ వెళ్లడమే ఈ ప్రమాదానికి కారణమని తెలుస్తోంది. నిర్మాణంలో ఉన్న ఫ్లైఓవర్‌ను మ్యాప్ గుర్తించకపోవడంతో ఈ దుర్ఘటన జరిగింది. ఉత్తరప్రదేశ్‌లో గతేడాది కూడా ఇలాంటి ఘటనే చోటుచేసుకుంది. అయితే, అది విషాదంగా ముగిసింది. గూగుల్ మ్యాప్స్ చూస్తూ ప్రయాణిస్తున్న ఓ కారు నదిలో పడిపోయింది. ఈ దుర్ఘటనలో ఇద్దరు సోదరులతో సహా ముగ్గురు వ్యక్తులు ప్రాణాలు కోల్పోయారు. బరేలీ నుంచి బదౌన్ జిల్లాలోని దాతాగంజ్‌కు వెళ్తుండగా ఫరీద్‌పూర్ వద్ద ఈ ప్రమాదం జరిగింది. దెబ్బతిన్న వంతెన గురించి గూగుల్ మ్యాప్స్‌లో సమాచారం లేకపోవడంతో, డ్రైవర్ కారును దానిపైకి నడిపాడు. దీంతో వాహనం దాదాపు 50 అడుగుల లోతున్న నదిలో పడిపోయింది.

## మొదటి పేజీ తరువాయి

## నూతన మంత్రులకు శాఖల కేటాయింపు ఎప్పుడో?

పట్టుబడుతు న్నారట. పైగా సీఎం రేవంత్ రెడ్డి, కూడా తన దగ్గర ఉన్న శాఖలను ఎవరికీ ఇచ్చేందు కు ఇష్టపడట్లేదట. దీంతో శాఖల కేటాయింపు పంచా యతీ ఢిల్లీకి చేరుకుందంటున్నారు.

విస్తరణ అయితే జరిగింది కానీ..కొత్త మంత్రులకు ఏయే శాఖలు కేటాయిస్తా రన్నది ఇప్పుడు చర్చనీ యాంశంగా మారింది. సీఎం రేవంత్‌రెడ్డి దగ్గరున్న శాఖల నుంచే కొన్ని శాఖలను కేటాయిస్తారా.? లేక ఇతర మంత్రుల వద్ద ఉన్న శాఖలను ప్రక్షాళన చేస్తారా అనేది హాట్ టాపిక్‌గా మారింది.

అయితే..ఇప్పుడిప్పుడే పాలన కుదురుకుంటున్న నేపథ్యంలో ప్రస్తుతానికి శాఖల ప్రక్షాళన వరకు వెళ్లే అవకాశం లేదని, తన దగ్గర ఉన్న శాఖల్లోని కొన్ని కొత్త మంత్రులకు ఇచ్చే యోచనలో సీఎం ఉన్నారట. ప్రస్తుతం సీఎం రేవంత్‌రెడ్డి దగ్గర సాధారణ పరిపాలన శాఖతోపాటు హెూంశాఖ, విద్యాశాఖ, మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ సంక్షేమం, కార్మిక, పశుసంవర్ధకం, మైనింగ్ శాఖలున్నాయి.

ఇందులో మున్సిపల్ శాఖ, విద్యాశాఖను వదులుకు నేందుకు సీఎం రేవంత్ ఒప్పుకోవట్లేదట. ఆ రెండు శాఖలను తానే పర్యవేక్షిం చాలని పట్టుదలతో ఉన్నట్లు తెలుస్తుంది...

విద్యాశాఖను ఎవ్వరికీ ఇవ్వబోనని ఉపాధ్యాయ, ఉద్యోగ సంఘాల సమావేశంలో ఇప్పటికే సీఎం రేవంత్ స్పష్టం చేశారు. ఇక హెూంశాఖ విషయానికి వస్తే కీలక కేసులు ఉండటంతో హెూంశాఖను కూడా ఎవరికి ఇవ్వకపోవచ్చన్న చర్చ జరుగుతోంది. కార్మిక, పశుసంవర్ధకం, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీల సంక్షే మం, మైనింగ్ శాఖలను కొత్త మంత్రులకు అప్పగించ నున్నట్టు తెలుస్తోంది. అయితే ఆ శాఖలను తీసుకునేందుకు సదరు మంత్రులు ఆసక్తిగా ఉన్నా రా?లేదా?అన్నది డిస్కషన్ పాయింట్ అయింది.

## హంతక భార్యలు వివాహ వ్యవస్థకు ముప్పు తెస్తున్నారా ?

హైదరాబాద్ నివాస్ న్యూస్ జూన్ 10



ఇటీవలి కాలంలో కొన్ని నేర ఘటనలు దేశవ్యాప్తంగా వైరల్ అవుతున్నాయి. అలాంటి వాటిలో ఎక్కువగా విలన్లు.. మహిళలు, భార్యలే. తాజాగా దేశవ్యాప్తంగా నేషనల్ మీడియాలోనూ మార్మోగిపోతున్న పేరు సోనమ్ రఘువంశీ. తన భర్త రాజా రఘువంశీని హనీమూన్‌కు అని మేఘాలయ తీసుకెళ్లి అక్కడ అడవుల్లో సుపారీ గ్యాంగ్ తో చంపించేసి..తాను మాత్రం ప్రియుడితో గడిపేందుకు యూపీ వెళ్లిపోయింది. మధ్యప్రదేశ్ లోని ఇండోర్ కు చెందిన ఆర్థికంగా బలంగా ఉన్న రెండు రఘువంశీ కుటుంబాలు ఇప్పుడు తమ కుటుంబాల దుస్థితిని తల్చుకుని దిగులుపడుతున్నారు.

భార్యల దురాగతాల క్రైమ్ న్యూస్ వైరల్

ఒక్క సోనమ్ కాదు..ఇటీవల వారానికో క్రైమ్ కథ .. అదీ కూడా భార్యల ఘోరాలు వైరల్ అవుతున్నాయి. ఓ భార్య నేవీలో పని చేసే భర్తను ముక్కలు చేసి డ్రమ్ములో వేసి సిమెంట్ పోస్తుంది. మరో భార్య ప్రియుడితో కలిసి భర్తను పాము కాటు వేయించి చంపేస్తుంది. ఇలాంటివి చెప్పుకుంటే లెక్కలేనన్ని. వీటికి తోడు భార్యల వేధింపులకు భరించలేక ఆత్మహత్యలు చేసుకునే భర్తల సంఖ్య పెరిగిపోయింది. బెంగళూరు టెకీ అతుల్ సుభాష్ ఆత్మహత్య ఘటన పెను సంచలనం సృష్టించింది. అలాంటి ఆత్మహత్యలు తర్వాత పదుల సంఖ్యలో బయటకు వచ్చాయి. ఎప్పటికప్పుడు ఈ భార్యల దురాగతాలే వైరల్ అవుతున్నాయి.

పెళ్లి చేసుకోకపోవడం బెటర్ అంటున్న నెటిజన్లు

ఇలాంటి నేరాలతో చాలా మంది నెటిజన్లు భయపడుతున్నారు. తాము పెళ్లి చేసుకోకూడదని అనుకుంటున్నామని ఈ కాలం అమ్మాయిలు మారిపోయారని అంటున్నారు. పెళ్లి కాక ముందు శారీరక సంబంధం లేని అమ్మాయిలే ఉండటం లేదని కొంత మంది చాలెంజ్ చేస్తున్నారు. వివాహ వ్యవస్థకు అమ్మాయిల తీరుతో పెద్ద ముప్పు ఏర్పడిందని కామెంట్లు చేస్తున్నారు. మగాళ్ల బాధలను పట్టించుకునేవారు కావాలని అంటున్నారు. మహిళల నేరాల గురించి బయటకు వచ్చినప్పుడల్లా వివాహ వ్యవస్థతో పాటు మహిళల హక్కులపై చర్చ ప్రారంభమవుతోంది.

సమాజం మారలేదు.. తేడా సోషల్ మీడియానే

అయితే కాస్త లోతుగా ఆలోచిస్తే చాలా మంది సమాజం ఏమీ మారలేదని కొంత మంది గుర్తు చేస్తున్నారు. కోట్ల కుటుంబాలు ఉన్న దేశంలో వివాహ వ్యవస్థ చాలా బలంగా ఉంది. ఎక్కడో ఓ చోట జరిగే నేరాలతో మొత్తం వ్యవస్థకు ముప్పు వస్తుందని.. అందరూ అలాగే ఉంటారనుకోవడం మంచిది కాదని అంటున్నారు. అప్పటికి ఇప్పటికీ తేడా సోషల్ మీడియా మాత్రమే. విపరీతంగా జరిగే ప్రచారాల వల్లనే ఇలాంటి సమస్యలు వస్తున్నాయంటున్నారు.

## మహా ప్రభు మాకొద్దు ఈవిఆర్ఓ

తిరుపతి జిల్లా నివాస్ న్యూస్ జూన్ 10

తిరుపతి జిల్లా ఓజిలి మండలం మనవాలి గ్రామ విఆర్ఓ అవినీతికి విస్కి వైఎస్ఆర్న ప్రజలు వీఆర్వో మాకొద్దు మహాప్రభు అంటూ వేడుకుంటున్నారు అవినీతి అధికారంలో ఉన్న ఓజీలి రెవెన్యూ కార్యాలయంలోకి కాంతి కిరణాలు ఎప్పుడు వస్తాయి. కమ్ముకున్న అవినీతి చీకటిని ఎప్పుడు చేలుస్తాయి? అవినీతి నిరోధక శాఖ అధికారులకు ఓజీలి రెవెన్యూ కార్యాలయం కనిపించడం లేదా? అవినీతి చేయడంలో ఓజీలి మండలం రెవెన్యూ కార్యాలయం రేసుగుర్రం ఇలా పరుగులు పెడుతుంది. గుర్రానికి కళ్లెం వేసి ఒడిసి పట్టాల్సిన అవినీతి నిరోధక శాఖ అధికారులు ఎటుపోయారు? ఈమండల రెవెన్యూ కార్యాలయం అనే చెట్టు మీద అవినీతి గింజల కోసం ఎదురుచూస్తున్న అనేక రాబందులు ఉన్నాయి. అవినీతి నిరోధక శాఖ అధికారులు గట్టిగా మాటేసి కొడితే అన్ని రాబందులు చేతికి చిక్కుతాయి అంటూ మండల ప్రజలు బాహాటంగా చెప్పుకుంటున్నారు. ఇక్కడ రెవెన్యూ సిబ్బందికి సమయపాలన ఉండదు ఆఫీసును అత్తారిల్లు భావించి ఇష్టం వచ్చినపుడు వస్తున్నారు ఇష్టం లేకపోతే వెళ్ళిపోతున్నారు. ఎలా ఉంది రెవిన్యూ అధికారుల పనితీరు




ఇకనైనా ఉన్నత అధికారులు కార్యాలయానికి వస్తున్న బాధితులకు న్యాయం చేసి రెవిన్యూ శాఖ అధికారుల మీద చర్యలు తీసుకోవాలంటూ ప్రజలు కోరుకుంటున్నారు

## బిటి రోడ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన

మామిడికుదురు :నివాస్ న్యూస్ ప్రతినిధి మండలంలోని లూటు కుర్రు శివాలయం నుంచి పాశర్ల పూడిలంక–బాడిలంక వరకు పంచా యతీరాజ్, ఎన్ఆర్ఇజిఎస్ నిధులు రూ.1.99 కోట్లతో బిటి రోడ్లు నిర్మాణ పనులకు మంగళవారం ఎంఎల్ఎ గిడ్డి సత్యనారాయణ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎంఎల్ఎ గిడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో రోడ్లకు పూర్వ వైభవం తెచ్చేలా సిఎం చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సిఎం పవన్‌కల్యాణ్ శ్రీకారం చుట్టారన్నారు. వేల కోట్ల నిధులతో గుంతలు పూడ్చడం, మరమ్మతులతో పాటు నూతన రోడ్ల నిర్మాణం చేస్తున్నారన్నారు. గత ప్రభుత్వంలో గుంతల మయమైన రోడ్లు నేడు సుందరంగా తీర్చిదిద్దుతున్నట్లు తెలిపారు.



గత 30 ఏళ్ల నుంచి కనీస మరమ్మతులకు నోచుకోకుండా ఉన్న ఈ రోడ్లు స్థానంలో బిటి రోడ్లు వేయాలని స్థానిక కూటమి నాయకులు, ప్రజల మేరకు నిధులు మంజూరు చేయడం జరిగిందని అన్నారు. రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపన చేసిన ఎంఎల్ఎకు ప్రజలు అభినందనలు తెలిపారు. రోడ్డు నిర్మాణ పనుల శంకుస్థాపనకు వచ్చిన ఎంఎల్ఎకు కూటమి నాయకులు, కార్యకర్తలు ఘనంగా స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో నగరం వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్ పెనుమాల లక్ష్మి, లూటుకుర్రు, పాశర్లపూడిలంక గ్రామల సర్పంచులు అడబాల రామసత్యనారాయణ, తెలగారెడ్డి సూర్యప్రకాశరావు, పాశర్లపూడి ఉప సర్పంచ్ తుండూరి బుజ్జి, జనసేన నాయకులు విళ్ళ సుబ్బారావు, నగరం వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ పినిశెట్టి రామచంద్రశేఖర్, నాయకులు మద్దాల ప్రభాకరరావు, తదితరులు పాల్గొన్నారు.

# దంతేవాడలో సచిన్ టెండూల్కర్ కలల క్షేత్రాలు



**చతిస్గఢ్హైదరాబాద్ నివాస్ న్యూస్ జూన్ 10**

ఛత్తీస్‌గఢ్‌లోని దంతేవాడ మావోయిస్టుల కంచుకోట. ఈ దండకారణ్యం ఎప్పుడూ తూపాకీ శబ్దాలతో.. బాంబు పేలుళ్లతో.. ఆర్త నాదాలతో దద్దరిల్లిపోతుంటోంది. మావోయిస్టుల అడ్డాగా ఉన్న ఈ అభయా రణ్యం.. ఇప్పుడు శాంతి దిశగా పయనిస్తోంది. దంతేవాడలోని కీలక ప్రాంతాలను భద్రతా దళాలు తమ ఆధీనంలోకి తెచ్చుకోవడం... మావోలు లొంగిపోవడం... లేక ఎన్ కౌంటర్ లో మరణించడంతో ఆ ప్రాంతంలో ఇప్పుడి ప్పుడే సాధారణ పరిస్థి తులు నెలకొంటున్నాయి. ఇప్పుడు దంతేవాడలోని యువతను.. పిల్లలను మావో బాట పట్టకుండా ఉండేందుకు కేంద్రం క్రీడలను అస్త్రంగా చేసుకోనుంది. క్రికెట్ మాస్టర్ సచిన్ ఆధ్వర్యంలో 50 మైదానాలు సిద్ధమవుతున్నాయి. క్రికెట్ గాడ్ నేతృత్వంలో.... నక్సలిజంతో ప్రభావితమైన దంతేవాడ జిల్లా... ఇప్పు డు క్రీడల వైపు చూస్తోంది. క్రికెట్ గాడ్, మాస్టర్ బ్లాస్టర్ సచిన్ టెండూల్కర్ ఆధ్వర్యంలో దంతేవాడ జిల్లాలో 50 మైదానాలను నిర్మిస్తున్నారు. ఎప్పుడూ బాంబుల శబ్దాలు, తుపాకీ మోతలు వినిపించే ఈ ప్రాంతంలో ఇప్పుడు పిల్లల నవ్వులు, ఆటలు, వ్యాయామాల మార్పు కనిపించనుంది. భారత క్రికెట్ దిగ్గజం సచిన్ టెండూల్కర్, మాన్ దేశి ఫౌండేషన్‌తో కలిసి బస్తర్ ప్రాంతంలోని 50 గ్రామాల్లో క్రీడా మైదానాల నిర్మాణా న్ని ప్రారంభించారు. ఈ మైదానాలు కేవలం ఆటల కోసం మాత్రమే కాదు, గ్రామీణ యువతకు శారీరక ఆరోగ్యం, ఆత్మవిశ్వాసం, క్రమశిక్షణ, నాయకత్వ లక్షణాలను అందించడమే లక్ష్యంగా పనిచేయనున్నాయి. క్రికెట్, ఫుట్‌బాల్, కబడ్డీ, ఖో–ఖో, అథ్లెటిక్స్ వంటి క్రీడలకు అవసరమైన మౌలిక సదుపాయాలు గ్రామస్తులే స్వయంగా నిర్మిస్తున్నారు. ఎలాంటి బయట కాంట్రా క్టర్లను పిలవకుండా, గ్రామ ప్రజలే మైదానాలు తయా రు చేసుకుంటున్నారు. ప్రతి మైదానం ఒక మార్పుకు చిహ్నం' అని ఫౌండేషన్ ప్రతినిధి దివ్య సింహా తెలిపారు. ఇవి గిరిజన సమాజాన్ని ప్రేరేపించడమే కాదు, పిల్లలకు కలలు కనే శక్తిని ఇస్తున్నాయన్నారు.

# గుంటూరు జైలుకు కొమ్మినేని!




**అమరావతి నివాస్ న్యూస్ జూన్ 10**

రాజధాని అమరావతి మహిళలపై అసభ్య వ్యాఖ్యల కేసులో మంగళ గిరి కోర్టు కొమ్మినేని శ్రీనివాస రావుకు కోర్టు 14 రోజులు రిమాండ్ విధించింది. ఈనెల 24 వరకు జ్యుడీషియల్ రిమాండ్ విధిస్తున్నట్లు మంగళగిరి కోర్టు పేర్కొంది. కొమ్మినేని శ్రీనివాసరావును గుంటూరు జిల్లా జైలుకు తరలించారు. కాగా అమరావతి మహిళలపై అసభ్య వ్యాఖ్యల కేసు లో కొమ్మినేని సోమవారం అరెస్టు అయ్యారు. ఇదే కేసులో మరో నిందితు డు కృష్ణంరాజు అజ్ఞాతం లోకి వెళ్లిపోయారు. ఆయన కోసం పోలీసులు గాలిస్తున్నారు.కొమ్మినేనిని సోమవారం హైదరాబాద్‌లో తుళ్లూరు పోలీసులు అరెస్టు చేశారు. అక్కడి నుంచి విజయవాడ మీదుగా గుంటూరులోని నల్లపాడు పోలీస్ స్టేషన్‌కు పోలీసులు తరలించారు. నేడు తొలుత గుంటూరు జీజీహెచ్‌లో వైద్య పరీక్షల అనంతరం పోలీసులు కొమ్మినేనిని కోర్టుకు తీసుకు వచ్చారు. ప్రభుత్వం, నిందితుడి తరఫు న్యాయ వాదుల వాదనలు విన్న అనంతరం కొమ్మినేనికి 14 రోజుల రిమాండ్ విధిస్తూ న్యాయస్థానం తీర్పుని చ్చింది. ఈ నెల 24 వరకు ఆయన కు జ్యుడీషియల్ రిమాండ్ విధించింది. సాక్షి ఛానల్‌లో నిర్వహించే ఓ చర్చా కార్యక్రమం సందర్భం గా జర్నలిస్టు కృష్ణంరాజు అమరావతి ప్రాంతాన్ని, అక్కడి మహిళలను ఉద్దే శించి అత్యంత జుగుప్సా కర రీతిలో వ్యాఖ్యలు చేశారు. అమరావతి దేవతల రాజధాని కాదు, వేశ్యల రాజధాని అంటూ జర్నలిస్టు కృష్ణంరాజు శ్రుతిమించి మాట్లాడారు.

# అధిక ఫీజులు వసూలుపై చర్యలు తీసుకోవాలి

అమలాపురం : **నివాస్ న్యూస్ ప్రతినిధి** అధిక ఫీజులు వసూలు చేస్తున్న ప్రయివేటు, కార్పొరేట్ స్కూల్స్ యాజమాన్యాలపై చర్యలు తీసుకోవాలని భారత విద్యార్థి ఫెడరే షన్(ఎస్ఎఫ్ఐ) జిల్లా కన్వీనర్ కె.శంకర్ డిమాండ్ చేశారు. మంగళవారం గొల్లగూడెం కార్యాలయంలో ఎస్ఎఫ్ఐ మహిళా కన్వీనర్ శశి అధ్యక్షతన సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఐఐటి, ఎంసెట్, జెఇఇ మెయిన్స్, నీట్ వంటి పేర్లతో కార్పొరేట్, ప్రయివేటు స్కూల్స్, కళాశాలలో ఇష్టారాజ్యంగా అధిక ఫీజులు వసూలు చేస్తున్నారని, విద్యార్థులను అధిక ఒత్తిడికి గురి చేస్తున్నారని అన్నారు. ఫీజుల పేర్లతో తల్లిదండ్రులపై అధిక భారాలను మోపుతున్నాయని విమర్శించారు. కొన్ని తరగతి గదుల్లో ఫ్యాన్స్ లేకుండా, వెలుతురు లేకుండా తరగతుల నిర్వహిస్తున్నారని, నిబంధనలు పాటించని భవనాల్లో తరగతులు నిర్వహిస్తున్నారని అన్నారు. వీటిపై ప్రభుత్వం వెంటనే స్పందించి తగు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

# హైదరాబాద్ లో మరో ఉప ఎన్నిక!




**హైదరాబాద్ నివాస్ న్యూస్ జూన్ 10**

తెలంగాణలో మరో ఉప ఎన్నికలకు రాజకీయ వేడి రాజేస్తుంది, జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ మృతితో హైదరాబాద్ నగరంలో బై పోల్ అనివార్యం అయింది, ఆర్నెళ్లలోపు ఎన్నికలు జరిగే అవకాశం ఉండగా ఎన్నిక ఏకగ్రీవం కాబోతుందా? లేక సిట్టింగ్ స్థానాన్ని కాపాడుకునేం దుకు బీఆర్ఎస్ ఎలాంటి ఎత్తులు వెయ్యబోతుంది, కంటోన్మెంట్ మాదిరిగా కాంగ్రెస్ పార్టీ తన కైవసం చేసుకోనుందా? అయితే కంటోన్మెంట్ ఉప ఎన్నికల పరీక్షలో నెగ్గిన అధికార కాంగ్రెస్ పార్టీ.. జూబ్లీహిల్స్‌లోనూ పాగా వేయాలనే పట్టుదలతో ఉంది. దానికి అనుగుణంగా వ్యూహరచనకూ సిద్ధమైనట్లు తెలుస్తోంది. వాస్తవానికి 2023 అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి హైదరాబాద్ జిల్లాలో ఒక్క సీటు కూడా దక్కలేదు. ఖైరతాబాద్‌లో బీఆర్ఎస్ నుంచి గెలిచిన దానం నాగేందర్.. ఆ తర్వాత కాంగ్రెస్ లో చేరారు. లోక్‌సభ ఎన్నికల సమయం లో కాంగ్రెస్ పార్టీ తరఫున సికింద్రాబాద్ నుంచి పోటీ చేసి, ఓటమిపాలయ్యారు. అదే సమయంలో.. ఎమ్మెల్యే లాస్య నందిత అకాల మరణంతో కంటో న్మెంట్ అసెంబ్లీ స్థానానికి జరిగిన ఉప ఎన్నికలో గెలిచి.. బీఆర్ఎస్ సిటింగ్ సీటును కైవసం చేసుకోవ డం అప్పట్లో కాంగ్రెస్ కు పెద్ద ఊరట నిచ్చింది. జూబ్లీహిల్స్ సీటునూ గెలుచుకుని హైదరాబాద్‌లో పార్టీ ప్రాతినిధ్యాన్ని పెంచు కోవాలని భావిస్తోంది. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన త ర్వాత ప్రభుత్వానికి మజ్లిస్ అన్ని విధాలుగా సహకరి స్తూ వస్తోంది. మజ్లిస్ సహకారంతో జూబ్లీహిల్స్ సీటును సునా యాసంగా కైవసం చేసుకోవ చ్చునన్న అంచనాతో కాంగ్రెస్ పెద్దలు ఉన్నారు.


# ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు పంపిణీ



**కావాలి నివాస్ న్యూస్ జూన్ 10**

అనారోగ్య కారణంగా వివిధ ఆసుపత్రులలో చికిత్స పొంది ముఖ్యమంత్రి సహాయ నిధికి దరఖాస్తు చేసుకున్న 29 మంది లబ్ధిదారులకు సంబంధించిన రూ.25,80,418 ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి ఆదివారం లబ్ధిదారులకు పంపిణీ చేశారు. కూటమి ప్రభుత్వం ఏర్పడి ఏడాది పూర్తయిన సందర్భంగా కావలి పట్టణంలోని మన్నెం గోపాల క్రిష్ణారెడ్డి కల్యాణ మండపంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఈ చెక్కులను ఎమ్మెల్యే పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఇప్పటివరకు ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి 402 మందికి రూ.4,04,34,051 పంపిణీ చేయడం జరిగిందని, మరో 210 మందికి చెక్కులు రావాల్సి ఉందని తెలిపారు.

# ఢిల్లీలో భారీ అగ్నిప్రమాదం?



**హైదరాబాద్ నివాస్ న్యూస్ జూన్ 10**

దేశ రాజధాని ఢిల్లీ లో భారీ అగ్ని ప్రమాదం సంభవిం చింది. ద్వారకా ప్రాంతం లోని ఓ అపార్ట్‌మెంట్‌లో మంగళవారం ఉదయం పెద్ద ఎత్తున మంటలు చెలరేగాయి. అపార్ట్‌మెంట్ లోని ఆరో అంతస్తు నుంచి మంటలు ఎగిసిపడుతు న్నాయి. సంఘటన స్థలానికి 8 అగ్గిమాపక యంత్రాలు చేరుకొని మంటలను అదుపు చేసే ప్రయత్నాలు కొనసాగిస్తు న్నాయి.ఈ మంటలో ముగ్గురు చిన్నారులు చిక్కుకున్నట్టు సమాచారం అగ్నిప్రమాదంతో భయాం దోళనకు గురైన అపార్ట్‌మెంట్ వాసులు ప్రాణాలను కాపాడుకునేందుకు పరు గులు తీశారు. ఈ క్రమంలో ముగ్గురు వ్యక్తులు భవనం పై నుంచి కిందపడిపోయి నట్లు తెలిసింది. వారి పరిస్థితి విషమంగా ఉన్నట్లు సమాచారం. అంతేకాదు, పలువురు నివాసితులు ఈ మంటల్లో చిక్కుకుపోయినట్లు తెలుస్తోంది. సమాచారం అందుకున్న అగ్నిమాపక అధికారులు వెంటనే ఘటనా స్థలికి చేరుకొని ఎనిమిది ఫైరింజన్ల సాయంతో మంటలను ఆర్పివేస్తున్నారు. భవనంలో చిక్కుకుపోయిన వారిని రక్షించేందుకు ప్రయ త్నిస్తున్నారు. అగ్నిప్రమాదా నికి గల కారణాలు ఇంకా తెలియరాలేదు.

# వృద్ధులకు,నిరాశ్రయులకు అందిస్తున్న భోజన వసతిపై సంబంధిత అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలి

## ఉమ్మడి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి కె.రత్నప్రసాదు








ఏలూరు, **నివాస్ న్యూస్ ప్రతినిధి** రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ అమరావతి వారి ఆదేశాల ప్రకారం ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి కె.రత్నప్రసాదు స్థానిక పత్తేబాద్ లోని పట్టణ నిరాశ్రుయుల వసతి గృహాన్ని సోమవారం సందర్శించారు.ఏలూరు పరిధిలోని వసతి గృహాలను తరచూ సందర్శించి అందులోని వృద్ధులకు మరియు నిరాశ్రయులు అందిస్తున్న వసతులుపైన పర్యవేక్షించి విధిగా రిపోర్టును రాష్ట్ర న్యాయసేవాధికార సంస్థకు సమర్పించాల్సి ఉందని అందులో భాగంగా సందర్శించడం జరిగిందని తెలియజేశారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ వసతి గృహ నిర్వాహకులు వసతి గృహంలో ఉంటున్న మహిళలకు, వృద్ధులకు నాణ్యమైన ఆహార పదార్థాలు అందించాలని, వైద్య సదుపాయల విషయములో తక్షణం తగు ఏర్పాట్లు చేయాలని సూచించారు.అవసరమైన పక్షంలో పారా లీగల్ వాలంటీరు ద్వారా సహాయాన్ని అందిస్తామని ఈ సౌకర్యాన్ని నిర్వాహకులు ఉపయోగించుకోవచ్చని సూచించారు.

పరిసరాల పరిశుభ్రత మరియు మురుగు కాల్వల క్లీనింగు విషయంలో సంబంధిత అధికారులు తగిన ఏర్పాట్లు చేయాలని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి కె.రత్నప్రసాదు సూచించారు. ఈ కార్యక్రమంలో ప్యానల్ న్యాయవాది జి.వి.భాస్కర్,వసతి గృహ నిర్వాహకులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ప్రతిభ అవార్డులు అందుకున్న బెల్లంకొండ కస్తూర్బా గాంధీ విద్యాలయం బాలికలు మరియు విజ్ డం స్కూల్ నాగిరెడ్డి పాలెం బాలికలు









బెల్లంకొండ **నివాస్ న్యూస్ ప్రతినిధి** కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయం బెల్లంకొండ మండలం గంగిరెడ్డిపాలెం గ్రామం జూన్ 9 20 25 న నరసరావుపేటలో జరిగిన షైనింగ్ స్టార్స్ 20 25 ప్రతిభ అవార్డులు సాధించిన విద్యార్థినులు పాశం మహాలక్ష్మి పెద్ది భావ్యశ్రీ భాగం ప్రసన్న రాయపాటి సుశీల నాగిరెడ్డి పాలెం విజ్ దమ్ స్కూల్ విద్యార్థినులు బలిజేపల్లి షేక్ అఫీషా త బసం మేధా యమునా లను నరసరావుపేట ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ నరసరావుపేట ఎమ్మెల్యే అరవింద్ బాబు పల్నాడు జిల్లా కలెక్టర్ అరుణ్ బాబు పల్నాడు జిల్లా విద్యాశాఖ అధికారిని చంద్రకళ కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయం స్పెషల్ ఆఫీసర్ టి ఉషారాణి విద్యార్థులను ప్రశంసించి సన్మానించడం జరిగింది

# జీకే విద్యాసంస్థల విద్యార్థులకు మూడు ప్రతిభ అవార్డులు అందజేసిన కలెక్టర్ అరుణ్ బాబు





మాచవరం **నివాస్ న్యూస్ ప్రతినిధి** రాష్ట్ర ప్రభుత్వం 2025 సంవత్సరానికి గానుప్రతిష్టాత్మకంగా ప్రకటించిన ప్రతిభా పురస్కారాలు పల్నాడు జిల్లా గురజాల నియోజకవర్గం మండల కేంద్రమైన మాచవరంలోని జీకే విద్యాసంస్థల విద్యార్థులకు మూడు ప్రతిభ అవార్డులు అందుకున్నారు. సోమవారం పల్నాడు జిల్లా కేంద్రమైన నరసరావుపేటలో పల్నాడు జిల్లా కలెక్టర్ అరుణ్ బాబు చేతుల మీదుగా విద్యార్థులు వెన్నగిరి పూజ గంగిరెడ్డిపాలెం. పత్తిపాటి గ్రేసీ కొత్తపాలెం. కావాటి ధరణి మాచవరం విద్యార్థులకు ఈ అవార్డు దక్కాయి ఈ అవార్డులను రాష్ట్ర మంత్రి గొట్టిపాటి రవికుమార్ పార్లమెంటు సభ్యులు లావు శ్రీకృష్ణదేవరాయలు నరసరావుపేట శాసనసభ్యులు చదలవాడ అరవింద్ బాబు విద్యాశాఖ అధికారి చంద్రకళలు ఈ అవార్డులను అందజేశారు ఈ సందర్భంగా 20000 రూపాయలు నగదు తో పాటు మోడల్ సర్టిఫికెట్లను అందజేశారు ఈ సందర్భంగా జీకే విద్యాసంస్థల వ్యవస్థాపక డైరెక్టర్ గంధం చెన్నకేశవులు ,

ప్రిన్సిపాల్ గంధం శ్యామ్ కుమార్ విద్యార్థులకు అభినందనలు తెలియజేశారు ప్రతిభ అవార్డు రావడానికి కృషిచేసిన విద్యార్థులకు వారికి విద్యాభ్యాసం చేసిన పాఠశాల ఉపాధ్యాయులకు ఈ సందర్భంగా జీకే విద్యాసంస్థల వారు అభినందనలు తెలియజేశారు అలాగే విద్యార్థుల తల్లిదండ్రులు కూడా ఈ సందర్భంగా అభినందించారు

# మాచవరం మండలంలో యోగాంతల పై ర్యాలీ నిర్వహించిన అధికారులు







మాచవరం **నివాస్ న్యూస్ ప్రతినిధి** మాచవరం మండలంలోని అన్ని గ్రామాల్లో యోగాంధ్ర కార్యక్రమం పై ర్యాలీ నిర్వహించారు ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లోని పంచాయతీ కార్యదర్శులు సచివాలయం సిబ్బంది అంగన్వాడీ కార్యకర్తలు గ్రామైక్య సంఘం అధ్యక్షులు డ్వాక్రా మహిళలు గ్రామస్తులు కలసి ఈ ర్యాలీ నిర్వహించారు ఈ సందర్భంగా మల్లవోలు గ్రామంలో యోగా ట్రైనర్స్ యోగ ఆసనాలు వేయించి గ్రామస్తులకు అవగాహన కల్పించారు మే 21 నుండి జూన్ 21వ తేదీ వరకు యోగ డే పురస్కరించుకొనియోగాంధ్ర కార్యక్రమాలు నిర్వహిస్తామని సచివాలయం కార్యదర్శులు అన్నారు ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల వీఆర్వోలు రెవెన్యూ సిబ్బంది ఎంపీడీవో కార్యాలయం సిబ్బంది ప్రజలు కూడా పెద్ద సంఖ్యలో హాజరయ్యారు

నివాస్ న్యూస్
బుధవారం.11.06.2025

## ఎలక్షన్ కమిషన్ కేంద్ర ఎన్నికల సంఘం సంచలన నిర్ణయం




**ఢిల్లీ/హైదరాబాద్ నివాస్ న్యూస్ జూన్ 10**

దేశంలో ప్రతిపక్షాల నుంచి తీవ్ర విమర్శలు వస్తున్న నేపథ్యంలో కేంద్ర ఎన్నికల సంఘం సంచలన నిర్ణయం తీసుకుంది. దేశంలోని పలు రాష్ట్రాల్లో రిగ్గింగ్ జరిగిందంటూ లోక్ సభ ప్రతిపక్ష నాయకుడు, కాంగ్రెస్ ప్రధాన నేత రాహుల్ గాంధీ ఇటీవల కేంద్ర ఎన్నికల సంఘం మీద తీవ్ర ఆరోపణలు చేసిన సంగతి తెలిసిందే. రాహుల్ తోపాటు ఇండియా కుటమిలోని అన్ని పార్టీలు ఈసీ మీద ఈ ఆరోపణలు చేస్తున్నాయి. అయితే తొలుత ఈ ఆరోపణలను ఖండించిన ఎన్నికల సంఘం ప్రస్తుతం ఓ సంచలన నిర్ణయం తీసుకుంది. మహారాష్ట్ర సహ పలు రాష్ట్రాల్లో జరిగిన పోలింగ్ లోని ఓటరు రోలింగ్ నెంబర్ల. ను విడుదల చేయనున్నట్టు ప్రకటించింది. కాగా ఈ నిర్ణయాన్ని కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ స్వాగతించారు.


## నేడు ఖర్గేతో సీఎం రేవంత్ సమావేశం



**ఢిల్లీ/హైదరాబాద్ నివాస్ న్యూస్ జూన్ 10**

టి.జి ఏఐసిసిఅధ్యక్షుడు మల్లిఖార్జున ఖర్గేతో మంగళవారం సీ.ఎం.రేవంత్ సమావేశం కానున్నారు. మంత్రుల శాఖల మార్పులు, చేర్పుల విషయంపై ఆయనతో చర్చించనున్నట్లు సమాచారం. అనంతరం ఆయన ఆమోదంతో శాఖలను ప్రకటించే అవకాశం ఉందని పార్టీ వర్గాల సమాచారం. దీనితో పాటుగా పార్టీ, ప్రభుత్వ కార్యక్రమాలు, స్థానిక సంస్థల ఎన్నికలు తదితర వాటి గురించి చర్చించనున్నట్లు తెలుస్తోంది.


## లక్ష రూపాయలు వసూలు చేసి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయలేదని ఆందోళనకు దిగిన గ్రామస్తులు




**మహబూబాబాద్ జిల్లా నివాస్ న్యూస్ జూన్ 10**

అనర్హులకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయించిన పంచాయతీ సెక్రటరీని సస్పెండ్ చేయాలని ఆందోళన మహబూబాబాద్ జిల్లా తొర్రూరు మండలం చీకటాయపాలెం గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల కేటాయింపులో అవకతవకలు జరిగాయని గ్రామ పంచాయతీ కార్యాలయం ఎదుట నిరసన ఇందిరమ్మ ఇండ్ల కేటాయింపులో అవకతవకలకు పాల్పడ్డ గ్రామ పంచాయతీ సెక్రటరీ పట్ల చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ నిరసన తెలిపిన గ్రామస్తులు

## బీహార్‌లో ఏడాదిగా నకిలీ పోలీస్ స్టేషన్



**హైదరాబాద్ నివాస్ న్యూస్ జూన్ 10**

స్థానిక యువత వద్ద డబ్బులు వసూలు చేసి పోలీస్ ఉద్యోగాలు ఇచ్చిన నిందితుడు బీహార్ పూర్ణియ జిల్లా మోహిని గ్రామానికి చెందిన రాహుల్ కుమార్ షా అనే వ్యక్తి నకిలీ పోలీసు స్టేషన్ తెరిచాడు గ్రామీణ రక్షాదళ్ పేరిట ఉద్యోగాలు ఇప్పిస్తానని స్థానిక యువత వద్ద లక్షలు వసూలు చేసిన రాహుల్ ఒక్కో నిరుద్యోగి వద్ద రూ.2,500 నుండి రూ.5,000 వరకు వసూలు చేసి వారికి పాలసీ యూనిఫాములు, లాఠీలు, నకిలీ ఐడీ కార్డులు అందించిన రాహుల్ అక్రమ మద్యం రవాణాపై దాడులు చేయించి, లంచం తీసుకొని సగం డబ్బులు తమకు ఇచ్చాడని పేర్కొన్న యువకులు దాదాపు ఏడాది తరువాత ఈ విషయం బయటపడడంతో, పోలీసులు గాలిస్తున్నారని తెలిసి పరారైన రాహుల్

## 14 ఏళ్ల గిరిజన బాలుడి ప్రాణాలు తీసిన కుల అహంకారం



**వరంగల్, నివాస్ న్యూస్ జూన్ 10**

తన వాటర్ హౌస్ ముందు స్నానం చేశాడని గిరిజన బాలుడిని విచక్షణారహితంగా కొట్టిన మహిళ, మనస్తాపంతో బాలుడి ఆత్మహత్య వరంగల్ జిల్లా నల్లబెల్లి మండలం కొండాపూర్ గ్రామానికి చెందిన రమేష్ లక్ష్మి దంపతుల కుమారుడు శ్రీకాంత్ (14) తన నానమ్మ దగ్గరే ఉంటూ వేసవి కాలంలో గొర్లను కాస్తున్నాడు అదే గ్రామానికి చెందిన కొమురమ్మ అనే మహిళ తమ గొర్రెను కోయాలని కోరగా, ఆమె ఇంటి ఆవరణలో గొర్రెను కోసిన శ్రీకాంత్ అనంతరం కొమురమ్మ బంధువుల వాటర్ హౌస్ వద్ద స్నానం చేస్తుండగా, మా వాటర్ హౌస్ ముందే స్నానం చేస్తావా అంటూ, శ్రీకాంత్ ను కులం పేరుతో దూషిస్తూ విచక్షణా రహితంగా కొట్టిన మహిళ దీంతో తీవ్ర మనస్తాపానికి గురయ్యి పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్న శ్రీకాంత్

## ఆన్‌లైన్ బెట్టింగ్‌కు మరో యువకుడు బలి



**సిరిసిల్ల, నివాస్ న్యూస్ జూన్ 10**

రాజన్న సిరిసిల్ల జిల్లా దేశాయిపల్లి గ్రామానికి చెందిన తుమ్మల వంశీ (20) అనే యువకుడు ఇంటర్మీడియట్ పూర్తి చేసి కారు మెకానిక్‌గా జీవనం కొనసాగిస్తున్నాడు మూడేళ్లుగా బెట్టింగ్‌కు బానిసగా మారి స్నేహితులు, పరిచయస్తుల దగ్గర దాదాపు రూ.10 లక్షలు అప్పు చేసిన వంశీ కుటుంబ సభ్యులు ఈ విషయం తెలుసుకొని మందలించడంతో, మనస్తాపానికి గురై పొలం వద్ద ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్న వంశీ

## భారత డిప్యూటీ చీఫ్ ఆఫ్ ఆర్మీ స్టాఫ్ గా రాజీవ్ ఘాయ్



**ఢిల్లీ హైదరాబాద్ నివాస్ న్యూస్ జూన్ 10**

ఆపరేషన్ సిందూర్ తర్వాత లెఫ్టినెంట్ జనరల్ రాజీవ్ ఘాయ్ కు మంచి పేరు వచ్చింది. కేంద్రం సైతం ఆయనపై ప్రశంసలు కురిపించింది. ఈ నేపథ్యంలో తాజాగా కేంద్రం ఆయనకు అదనపు బాధ్యతలు అప్పగించి డిప్యూటీ చీఫ్ ఆఫ్ ఆర్మీ స్టాఫ్ గా నియమించింది. భారత సైన్యంలోని ముఖ్యమైన పోస్టులలో ఇది ఒకటి. ఇక నుంచి ఆయన భారత సైన్యం, నిఘా సంస్థతో సహా ఇతర ముఖ్యమైన విభాగాల మధ్య సమన్వయం కోసం పనిచేయనున్నారు. అలాగే డైరెక్టర్ జనరల్ ఆఫ్ మిలిటరీ ఆపరేషన్స్ (DGMO)గా కూడా పని చేస్తారు.

## డుంబ్రిగుడలో వర్షం

డుంబ్రిగుడ: **నివాస్ న్యూస్ ప్రతినిధి** మండలంలో మంగళవారం ఓ మోస్తారు వర్షం కురిపింది. ఉదయం నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు ఏకధాటిగా మోస్తరు వర్షం కురవగా సాయంత్రం వరకు చినుకులతో తేలికపాటి వర్షం కురిసింది. దీంతో, ఒక్కసారిగా వాతావరణం మారింది. అధిక ఉష్ణోగ్రతతో మండుతున్న ఎండలతో ఉక్కపోతకు గురవుతున్న గిరిజనులకు ఈ వర్షంతో వాతావరణం చల్లబడడంతో కొంత ఉపశమనం కలిగింది. అరకులోయ రూరల్:అరకులోయ మండల పరిసర ప్రాంతంలో భారీ వర్షం కురిసింది. వాహనచోదకులు, పాదాచారులు, ఉద్యోగులు ఇబ్బందులు పడ్డారు. పలు గ్రామాల్లో రోడ్లన్నీ జలమాయమయ్యాయి. వరి నార్లు, కూరగాయల విత్తనాలకు ఎంతో మేలు చేస్తుందని రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

## కోర్టు ఆదేశాల ధిక్కరణ అక్రమ నిర్మాణాలపై స్థానికుల ఆగ్రహం





మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా జూన్,10 నివాస్ న్యూస్ ప్రతినిధి:- మేడ్చల్ జిల్లా, కీసర మండలం, దమ్మాయిగూడ మున్సిపాలిటీ పరిధిలో నిబంధనలకు విరుద్ధంగా జరుగుతున్న నిర్మాణాలపై స్థానికులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. సర్వే నంబర్ 139లోని ప్లాట్ నంబర్లు 56, 58, 74 లలో ఎలాంటి మున్సిపల్ అనుమతులు లేకుండా, అంతేకాకుండా కోర్టు ఇంజక్షన్ ఆర్డర్ ఉన్నప్పటికీ నాలుగు ఇళ్ల నిర్మాణాలు యథేచ్ఛగా కొనసాగుతున్నాయని ప్రజలు ఆరోపించారు. కోర్టు ఆదేశాలను ధిక్కరించి జరుగుతున్న ఈ నిర్మాణాలపై అధికారులు తక్షణమే చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేస్తున్నారు.

కోర్టు ఆదేశాల ధిక్కరణ

ప్రస్తుతం సర్వే నంబర్ 139లోని ప్లాట్ నంబర్లు 56, 58, 74లలో అక్రమ నిర్మాణాలను చేపడుతున్నారు. ఈ సర్వే నంబర్‌కు సంబంధించి కోర్టు ద్వారా ఇప్పటికే ఇంజక్షన్ ఆర్డర్ ఇవ్వబడింది. అంటే, ఈ ప్లాట్లలో ఎటువంటి నిర్మాణాలు చేపట్టకూడదని కోర్టు స్పష్టమైన ఆదేశాలు జారీ చేసింది. అయినప్పటికీ, ఈ ఆదేశాలను ఏ మాత్రం లెక్కచేయకుండా నిర్మాణాలు కొనసాగుతున్నాయి.

ప్రభుత్వ ఉద్యోగుల ప్రమేయంపై ఆరోపణలు

స్థానికుల ఆరోపణల ప్రకారం, స్థానిక మున్సిపాలిటీ టౌన్




ప్లానింగ్ అధికారులతో మాట్లాడుకున్న తర్వాతే అట్టి నిర్మాణాన్ని ప్రారంభించారని తెలుస్తోంది. ఇది ప్రభుత్వ ఉద్యోగుల ప్రమేయంపై అనుమానాలకు దారి తీస్తోంది.

అధికారుల నిర్లక్ష్యంపై అనుమానాలు

ఈ నిర్మాణాల గురించి అధికారులకు తెలియదా, లేక తెలిసి తెలియనట్టు వ్యవహరిస్తున్నారా అన్న అనుమానాలు ప్రజల్లో తలెత్తుతున్నాయి. కోర్టు ఆదేశాలను ధిక్కరించి జరుగుతున్న ఈ అక్రమ నిర్మాణాలపై మున్సిపల్ అధికారులు ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. కావున, అధికారులు తక్షణమే స్పందించి, అనుమతులు లేని నిర్మాణాలపై చట్టపరమైన చర్యలు తీసుకొని, కోర్టు ఆదేశాలను అమలు చేయాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.

## గుగులోతు సారయ్య రవీన మ్యారేజ్ రిసెప్షన్ లో పాల్గొన్న లంబాడా లైవ్ ఐక్యవేదిక ఉమ్మడి జిల్లా అధ్యక్షులు లావుడియా పల్లవి రాజు నాయక్....

వరంగల్ జిల్లా జూన్ 10 నివాస్ న్యూస్ ప్రతినిధి:-

వరంగల్ జిల్లా పల్లార్ గూడ వి ఆర్.ఎన్ తండ లో గుగులోతు భద్రమ్మ సములు కనిష్ట పుత్రుడు సారయ్య కోడలు రవీన నూతన దంపతుల మ్యారేజ్ రిసెప్షన్ లో పాల్గొన్న బంధుమిత్రులు శ్రేయోభిలాషులు ముఖ్య నాయకులు చైతన్య డిగ్రీ కాలేజ్ సబ్ రిజిస్టర్ భూక్య మౌనిక మురళి భాస్కర్ భానుప్రియ రియన్ని మరియు లంబాడ లైవ్ ఐక్యవేదిక ఉమ్మడి జిల్లా అధ్యక్షులు జర్నలిస్టు లావుడియా పల్లవి రాజు నాయక్ ఆర్టీసీ డిపార్ట్మెంట్ ఎస్సీ ఎస్టీ అసోసియేషన్ అధ్యక్షులు లావుడియా వనిత గోవర్ధన్ టీచర్ పోరిక సుజాత గులాబ్ సింగ్ పోరిక వనిత రవినాథ్ కోర్ర భారతి ధరమ్ సింగ్ కోర్ర విమల జట్ మాల్ నునావత్ మానస రవి చైతన్య రాథోడ్ అర్జున్ రాథోడ్ హాసిని రాథోడ్ విజయ్ దంపతులు భూక్య



విజయ రాజు నాయక్ మరియు బంధుమిత్రులు అందరూ సారయ్య రవీన నూతన దంపతులను నిండు నూరేళ్లు చల్లగా ఉండాలని దేవుని ఆశీస్సులు మీకు మీ కుటుంబానికి ఎల్లవేళలా ఉండాలని సుఖశాంతులతో వర్ధిల్లాలని ఆశీర్వదించడం జరిగింది.......

## మంత్రి దామోదర్ నర్సింహాన్ని మర్యాద పూర్వకంగా కలిసిన అడ్లూరి లక్ష్మణ్ కుమార్

**హైదరాబాద్ నివాస్ న్యూస్ జూన్ 10**

ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ ని తన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసిన మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అడ్లూరిని అభినందించి, ఆశీర్వదించిన మంత్రి దామోదర ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని, రాష్ట్ర అభివృద్ధికి కృషి చేయాలని సూచించిన మంత్రి దామోదర సామాజిక న్యాయానికి కేరాఫ్ కాంగ్రెస్ అని పేర్కొన్న దామోదర ఎస్సీ వర్గీకరణ, కుల గుణన, బీసీల రిజర్వేషన్ల పెంపు, మంత్రి వర్గంలో నలుగురు ఎస్సీలకు స్థానం కల్పించడం, స్పీకర్‌గా అవకాశం ఇవ్వడం వంటి అంశాలను గుర్తు చేసుకున్న మంత్రులు



## సిద్దిపేటకేసీఆర్‌తో హరీష్ రావు భేటీ

**హైదరాబాద్ నివాస్ న్యూస్ జూన్ 10**

కాళేశ్వరం కమిషన్ఎదుట బీఆర్ఎస్ కీలక నేత, సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావు విచారణ ముగిసింది. దాదాపు 40 నిమిషాల పాటు హరీష్ రావును కమిషన్ చైర్మన్ జస్టిస్ పీసీ ఘోష్ ప్రశ్నించారు. ప్రాజెక్టు రీడిజైనింగ్ కారణాలను తెలుసుకున్నారు. రీడిజైనింగ్‌తో పాటు పలు కీలక అంశాలపై ప్రశ్నల వర్షం కురిపించారు. విచారణ అనంతరం హరీష్ రావు హుటాహుటిన ఎర్రబెల్లిలోని కేసీఆర్ ఫామ్‌హౌజ్‌లు వెళ్లారు. కేసీఆర్‌తో భేటీ అయ్యి విచారణకు సంబంధించిన అంశాలను వివరించారు. కాళేశ్వరం కమిషన్ ఎంక్వైరీ అనంతరం వీరు భేటీ కావడం హాట్ టాపిక్‌గా మారింది. హరీష్ రావుతో పాటు మాజీ మంత్రి, బాల్కొండ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి కూడా ఉన్నారు. కాగా, విచారణ



అనంతరం హరీష్ రావు మీడియాతో మాట్లాడుతూ.. కమిషన్ అడిగిన అన్ని ప్రశ్నలకు సమాధానమిచ్చానని అన్నారు. ఆధారాలు కూడా సమర్పించినట్లు తెలిపారు.


## ఆకట్టుకుంటున్న.. ఇనుప వంతెన

చింతపల్లి:చింతపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాల వెనుకభాగంలో నిమ్మగడ్డి కంపెనీ సమీపంలోని కాలువపై ఏర్పాటు చేసిన ఇనుప వంతెన పర్యాటకులను ఆకట్టుకుంటోంది. ప్రకృతి సోయగాలకు నిదర్శనంగా నిలిచే ఈ వంతెన సందర్శకులకు విశేషంగా నచ్చుతుంది. గత నాలుగేళ్ల క్రితం హీరో ఆది నటించిన ఆపరేషన్ గోల్డ్ ఫిష్ సినిమాకు సంబంధించి కొన్ని ముఖ్యమైన దృశ్యాలను ఈ వంతెనపై చిత్రీకరించారు. అప్పటినుండి ఈ వంతెన పర్యాటక



ప్రాధాన్యం సంతరించుకుంది. సందర్శకులు ఇక్కడి అందాలను ఆస్వాదిస్తూ సెల్ఫీలు, ఫోటోలు తీసుకోవడంలో మునిగిపోతున్నారు.

# దేశంలో పెరుగుతున్న కరోనా కేసులు, మరణాలు తెలంగాణలో 10 ఆక్టీవ్ కేసులు



హైదరాబాద్, నివాస్ న్యూస్ జూన్ 10

భారత్‌లో ప్రస్తుతం 6,815కి చేరిన యాక్టివ్ కేసులు 24 గంటల్లో 324 కొత్త కేసులు నమోదు, ముగ్గురు మృతి ఈ ఏడాది ఇప్పటి వరకు కరోనాతో 68 మంది మృతి ఒక్క కేరళ రాష్ట్రంలోనే 2,053 కరోనా యాక్టివ్ కేసులు గుజరాత్ 1,109, బెంగాల్ 747, ఢిల్లీ 691 కరోనాకేసులు మహారాష్ట్ర 613, కర్నాటకలో 559 యాక్టివ్ కేసులు ఏపీలో 86, తెలంగాణలో 10 కరోనా యాక్టివ్ కేసులు


# డిప్యూటీ సీఎం భట్టికి హైకమాండ్ నుంచి పిలుపు



హైదరాబాద్ నివాస్ న్యూస్ జూన్ 10

ఢిల్లీకి వెళ్లనున్న డిప్యూటీ సీఎం భట్టి మంత్రుల సమావేశంలో ఉండగా ఫోన్ శాఖల మార్పుపై ఆరా తీసిన హైకమాండ్ ఇప్పటికే ఢిల్లీ బయల్దేరిన ఉత్తమ్.. కాసేపట్లో ఢిల్లీ వెళ్లనున్న డిప్యూటీ సీఎం భట్టి రెండు రోజులుగా ఢిల్లీలోనే సీఎం రేవంత్‌రెడ్డి మంత్రుల శాఖల్లో మార్పులు చేసే యోచనలో అధిష్ఠానం కొత్త మంత్రులకు శాఖల కేటాయింపుపై.. రాహుల్‌గాంధీ, ఖర్గేను కలవనున్న ఉత్తమ్, భట్టి

# డిప్యూటీ సీఎం భట్టికి హైకమాండ్ నుంచి పిలుపు






హైదరాబాద్ నివాస్ న్యూస్ జూన్ 10

కాసేపట్లో ఢిల్లీకి వెళ్లనున్న డిప్యూటీ సీఎం భట్టి మంత్రుల సమావేశంలో ఉండగా ఫోన్ శాఖల మార్పుపై ఆరా తీసిన హైకమాండ్ ఇప్పటికే ఢిల్లీ బయల్దేరిన ఉత్తమ్.కాసేపట్లో ఢిల్లీ వెళ్లనున్న డిప్యూటీ సీఎంభట్టి రెండు రోజులుగా ఢిల్లీలోనే సీఎం రేవంత్‌రెడ్డి మంత్రుల శాఖల్లో మార్పులు చేసే యోచనలో అధిష్ఠానం కొత్త మంత్రులకు శాఖల కేటాయింపుపై..రాహుల్‌గాంధీ, ఖర్గేనుకలవనున్న ఉత్తమ్, భట్టి

# 'కాకాణి'కి 14 రోజుల రిమాండ్



నివాస్ న్యూస్ ప్రతినిధి

గుంటూరు జిల్లా ప్రతినిధి : అక్రమ మైనింగ్ కేసులో రిమాండ్‌లో ఉన్న మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డికి గుంటూరు సిఐడి కోర్టు 14 రోజుల రిమాండ్ విధించింది. మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి ఫోటోలను మార్ఫింగ్ చేసి అసభ్యకరంగా సోషల్ మీడియాలో పోస్టులు పెట్టారని 2022లో నెల్లూరు జిల్లాలో ఆయనపై టిడిపి కార్యకర్త మేకల సురేంద్ర ఫిర్యాదు చేశారు. ఈ ఫిర్యాదును అప్పట్లో నెల్లూరు జిల్లా పోలీసులు పట్టించుకోలేదు. తాజాగా టిడిపి నాయకులు జనవరి 20న రాష్ట్ర డిజిపికి ఫిర్యాదు చేశారు. దీంతో పిటి వారెంటుపై ఆయనను అరెస్టు చేసి గుంటూరు సిఐడి కోర్టుకు తీసుకొచ్చారు. న్యాయమూర్తి రిమాండ్ విధించడంతో నెల్లూరు జైలుకు కాకాణిని తరలించారు.

# ఖరీఫ్‌కు ముందుగానే సాగునీరు



నివాస్ న్యూస్ ప్రతినిధి

అమరావతి బ్యూరో : ఖరీఫ్ పంటకు ముందుగానే సాగునీరు అందించాలని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆదేశించారు. వ్యవసాయశాఖపై మంగళవారం ఉండవల్లి క్యాంపు కార్యాలయంలో సమీక్ష నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తుపాను బారి నుండి ఖరీఫ్ పంటను కాపాడుకునేలా నీటి విడుదల ఉండాలని చెప్పారు. ముందుగా నీరు ఇస్తే పంటలు ముందుగానే చేతికొస్తాయని, ఫలితంగా తుపాన్ల వల్ల పంటనష్టం తప్పుతుందని సిఎం అన్నారు. 365 రోజులు సాగు భూములు పచ్చగా ఉండేలా చూడాలని, దీనికోసం మూడు పంటల విధానం తీసుకురావాలని చెప్పారు. వచ్చే ఏడాది వేసవిలో ఉత్తర కోస్తా, గోదావరి, కృష్ణా డెల్టాల్లో 5 లక్షల ఎకరాల్లో వేసవి పంటలు వేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. అనంతపురం వంటి జిల్లాల్లో నాలుగు నెలలు సాగుచేసి ఎనిమిది నెలలు వదిలేస్తున్నారని, దీనివల్ల భూసారం దెబ్బతింటోందని చెప్పారు. వచ్చే వేసవిలో జలవనరుల లభ్యతను దృష్టిలో ఉంచుకుని 141 మండలాల్లో పంటలసాగు జరిగేలా రైతులను సన్నద్ధం చేయాలని పేర్కొన్నారు. వీటిలో 19 మండలాలు రిజర్వాయర్లు, 57 మండలాలు చెరువులు, 65 మండలాలు భూగర్భ జలాలపై ఆధారపడి ఉన్నాయని, వీటిని వినియోగించుకుని దిగుబడులు సాధించాలన్నారు. వరిలో అధిక డిమాండు ఉన్న సన్నరకాలను పండించేలా రైతులను ప్రోత్సాహించాలని చెప్పారు. రైతుకు ఆదాయం పెరిగేలా అధికారుల చర్యలు ఉండాలని వివరించారు. వరిలో అంతర పంటగా గట్లపై కూరగాయలు, పండ్ల మొక్కలు పెంచే విధానాన్ని ప్రయోగాత్మకంగా అమలు చేయాలని సూచించారు. రైతుల పొలం మధ్యలో వెడల్పుగా అదనపు గట్టు వేసేలా అవగాహన కల్పించాలని పేర్కొన్నారు. ఈ గట్లను ఉపాధి హామీ నిధులతో ఏర్పాటు చేయాలని సూచించారు, దీంతోపాటు వరిపంటు చుట్టుపక్కల ఆక్వాకల్చర్, హార్టీకల్చర్ సాగయ్యేలా చూడాలని తెలిపారు. ఎరువులు పురుగుమందుల వినియోగాన్ని 35 లక్షల టన్నులకు తగ్గించాలని పేర్కొన్నారు. పల్సెస్, మిల్లెట్స్ సాగు పెరగాలని తెలిపారు. ఈ సీజన్లో రైతులు కోరిన 24 గంటల్లో బ్యాంకులు రుణాలు ఇవ్వాలని ముఖ్యమంత్రి చంద్రబాబు తెలిపారు. అధికారులు మాట్లాడుతూ పశ్చిమగోదావరి, ఏలూరు, కోనసీమ, తూర్పు గోదావరి, కాకినాడ, కృష్ణాజిల్లాల్లో భూములకు సాగునీరు ఇప్పటికే విడుదల చేసినట్లు తెలిపారు. జులై మొదటివారంలో గుంటూరు, బాపట్ల, ప్రకాశం జిల్లాలకు నీరు ఇచ్చేందుకు ప్రణాళికలు సిద్ధం చేశామని వివరించారు. గత 20 ఏళ్లలో రాష్ట్రం 14 తుఫాన్లు ఎదుర్కొందని, వీటిల్లో ఐదు తుఫాన్లు అక్టోబరులోనూ, ఆరు తుఫాన్లు నవంబరులోనూ, మూడు తుఫాన్లు డిసెంబర్లో ప్రభావం చూపాయని వివరించారు. అక్టోబర్లో వచ్చే తుపాన్లు ఎక్కువగా ఉత్తర కోస్తా, తూర్పుగోదావరి జిల్లాల్లో నష్టం కలిగించాయని వివరాలు సిఎంకు అందించారు.

'సుపరిపాలన-స్వర్ణాంధ్ర' పేరుతో రేపు రాష్ట్ర స్థాయి వేడుక

ఏడాది పాలనపై అమరావతిలో భారీ బహిరంగ సభ

టిడిపి, జనసేన, బిజెపి కూటమి అధికారంలోకి వచ్చి ఈ నెల 12 నాటికి ఏడాది పూర్తి కానుంది. ఈ నేపథ్యంలో అధికారంలోకి వచ్చిన రోజును 'సుపరిపాలన - స్వర్ణాంధ్ర' పేరుతో ప్రభుత్వం రాష్ట్ర పండగగా నిర్ణయించింది. ఈ మేరకు ప్రభుత్వం జిఓ ఆర్‌టి నెంబరు 1137ను మంగళవారం విడుదల చేసింది. అదేరోజు సాయంత్రం ఎంపిలు, ఎమ్మెల్యేలు, అఖిల భారత అధికారులు, హెచ్‌ఒడిలతో కార్యక్రమం నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఈ నెల 12న అమరావతిలో బహిరంగ సభ నిర్వహించేందుకు కూడా ఏర్పాట్లు చేయాలని ఆదేశించింది. ఇదే అంశంపై సిఎం చంద్రబాబు.. ఎంపి, ఎమ్మెల్యేలతో మంగళవారం టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. ఏడాది పాలనపై బహిరంగ సభలో ప్రభుత్వ అభివృద్ధి పథకాలపై ప్రకటన చేయడంతోపాటు రానున్న నాలుగేళ్ల పాలనా కాలంలో ఎలా ముందుకెళ్లాలనే అంశంపై దిశా నిర్దేశం చేయనున్నట్లు పేర్కొన్నారు. ఏడాది పాలన కార్యక్రమాల్లో ఎమ్మెల్యేలందనూ తప్పనిసరిగా హాజరుకావాలన్నారు.

# ఇప్పటికీ భయాందోళనలే..



నివాస్ న్యూస్ ప్రతినిధి

న్యూఢిల్లీ బ్యూరో : కాశ్మీర్, పాకిస్తాన్ ఆక్రమిత కాశ్మీర్‌లను వేరుచేసే నియంత్రణ రేఖ వెంబడి ఉన్న ఉరి పట్టణంలో సంఘర్షణ భయం ఇంకా తొలగిపోలేదు. ఆపరేషన్ సిందూర్ తర్వాత ఉరి, దాని పరిసర ప్రాంతాల్లో జరిగిన ఇండో-పాక్ ఘర్షణల్లో నియంత్రణ రేఖ వెంబడి అత్యధిక నష్టం జరిగింది. శ్రీనగర్ నుండి బారాముల్లాకు వెళ్లే రహదారి ఉరికి చేరుకుంటుండగా, ఘర్షణ వల్ల జరిగిన నష్టం అవశేషాలు రహదారికి ఇరువైపులా కనిపిస్తాయి. ఘర్షణ వల్ల జరిగిన నష్టాన్ని ప్రత్యక్షంగా చూడటానికి, నియంత్రణ రేఖ వెంబడి నివసిస్తున్న వారిని ఓదార్చడానికి వెళ్లిన సిపిఎం ప్రతినిధి బృందం ఉరీ పట్టణానికి చేరుకున్న వెంటనే ఫిర్యాదుల వెల్లువెత్తాయి. భారతదేశం, పాకిస్తాన్ మధ్య వివాదం జరిగినప్పుడల్లా, నియంత్రణ రేఖ సరిహద్దులోని సామాన్యులే దాని భారాన్ని భరించాల్సి ఉంటుంది. అయితే, సామాజిక కార్యకర్త, రిటైర్డ్ వైద్య అధికారి బషీర్ చల్కు.. సిపిఎం ప్రతినిధి బృందంతో ఇలా అన్నారు. 'ఉరి, సమీప ప్రాంతాల్లో కేవలం 69 బంకర్లు ఉన్నాయి. ఇక్కడ షెల్లింగ్, హింస కొనసాగుతోంది. ఈసారి కూడా భారీ షెల్లింగ్ జరిగినప్పుడు, బంకర్లు నిండిపోయాయి. చాలా మంది ప్రజలు తమ సొంత ఆశ్రయాలను సిద్ధం చేసుకోవడం ద్వారా తమను తాము రక్షించుకున్నారు. పాకిస్తాన్ షెల్లింగ్ సరిహద్దు గ్రామాల్లో తీవ్ర నష్టాన్ని కలిగించింది. చాలా ఇళ్లు ధ్వంసమయ్యాయి. ఒకే ఒక మరణం నమోదైనప్పటికీ, పిల్లలతో సహా చాలా మంది గాయపడ్డారు. ఇళ్లు, ఆస్తులను కోల్పోయిన వారికి తగిన పరిహారం అందలేదు. పూర్తిగా ఇళ్లు కోల్పోయిన వారికి రూ. 1.30 లక్షలు మాత్రమే కేటాయించారు. ఇది పూర్తిగా సరిపోదు' అని అన్నారు. ప్రతినిధి బృందానికి నాయకత్వం వహించిన సిపిఎం ప్రధాన కార్యదర్శి ఎంఎ బేబి బాధితులకు పరిహారం పొందడానికి అన్ని ప్రయత్నాలూ చేస్తామని హామీ ఇచ్చారు. లోక్‌సభ సభ్యుడు, పొలిట్ బ్యూరో సభ్యులు అమ్రారామ్, లోక్‌సభ పక్షనేత కె రాధాకృష్ణన్, ఎంపిలు ఎఎ రహీమ్, ఎస్ వెంకటేశన్, బికాష్ రంజన్ భట్టాచార్య, కేంద్ర కమిటీ సభ్యుడు ముహ్మద్ యూసుఫ్ తరిగామి కూడా ఈ బృందంలో ఉన్నారు.

# అన్నదాతల పండుగ ఏరువాక రేపే.

## -వ్యవసాయ పనులకు శుభారంభం
## రైతన్నలకు మంత్రి నారా లోకేష్ ఏరువాక శుభాకాంక్షలు

మంగళగి రి నివాస్ న్యూస్ జూన్ 10

నాగరికత ఎంతగా ముందుకు సాగినా.. నాగలి లేనిదే పని జరగదు. రైతు లేనిదే పూట గడవదు. అలాంటి వ్యవసాయానికి సంబంధించిన పండుగే ఏరువాక పౌర్ణమి. దీనినే హలపౌర్ణమి అని కూడా అంటారు. ఇంతకీ ఈ ఏరువాక పౌర్ణమి విశిష్టత ఏమిటి. దాన్ని ఈ రోజునే ఎందుకు చేసుకుంటారు అంటే... వైశాఖ మాసం ముగిసి జ్యేష్ఠం మొదలైన తరువాత వర్షాలు కురవడం మొదలవుతాయి. ఒక వారం అటూ ఇటూ అయినా కూడా, జ్యేష్ఠ పౌర్ణమినాటికి తొలకరి పడక మానదు. భూమి మెత్తబడకా మానదు. అంటే నాగలితో సాగే వ్యవసాయపు పనులకు ఇది శుభారంభం అన్నమాట. అందుకనే ఈ రోజున ఏరువాక అంటే 'దుక్కిని ప్రారంభించడం' అనే పనిని ప్రారంభిస్తారు. అయితే జ్యేష్ఠ శుద్ధ పౌర్ణమి వరకూ ఎందుకు ఆగడం. ఖాళీగా ఉంటే కాస్త ముందర నుంచే ఈ దుక్కిని దున్నేయవచ్చు కదా అన్న అనుమానం రావచ్చు. ఎవరికి తోచినట్లు వారు తీరికని బట్టి వ్యవసాయాన్ని సాగిస్తే ఫలితాలు తారుమారైపోతాయి. సమిష్టి కృషిగా సాగేందుకు, పరాగ సంపర్కం ద్వారా మొక్కలు ఫలదీకరణం చెందేందుకు, రుతువుకి అనుగుణంగా వ్యవసాయాన్ని సాగించేందుకు... ఇలా రకరకాల కారణాలతో ఒక వ్యవసాయిక క్యాలండర్‌ను ఏర్పరిచారు మన పెద్దలు. అందులో భాగమే ఈ ఏరువాక పౌర్ణమి. కొంతమంది అత్యుత్సాహంతో ముందే పనిని ప్రారంభించకుండా, మరికొందరు బద్ధకించకుండా... ఈ రోజున ఈ పనిని చేపట్టక తప్పదు.

వ్యవసాయ పనిముట్లకు పూజలు...

ఏరువాక పౌర్ణమి రోజు వ్యవసాయ పనిముట్లు అన్నింటినీ కడిగి శుభ్రంచేసుకుంటారు రైతులు. వాటికి పసుపుకుంకుమలు అద్ది పూజించుకుంటారు. ఇక ఎద్దుల సంగతైతే చెప్పనక్కర్లేదు. వాటికి శుభ్రంగా స్నానం చేయించి, వాటి కొమ్ములకు రంగులు పూస్తారు. కాళ్లకు గజ్జలు కట్టి, పసుపుకుంకుమలతో అలంకరించి హారతులిస్తారు. పొంగలిని ప్రసాదంగా చేసి ఎద్దులకు



తినిపిస్తారు. ఇక ఈ రోజున జరిగే తొలి దుక్కిలో కొందరు తాము కూడా కాడికి ఒక పక్కన ఉండి ఎద్దుతో సమానంగా నడుస్తారు. వ్యవసాయ జీవనంలో తమకు అండగా నిలిచి, కష్టసుఖాలను పాలుపంచుకునే ఆ మూగ జీవాల పట్ల ఇలా తమ అభిమానాన్ని వ్యక్తం చేస్తారు. ఇక ఏరువాక సాగుతుండగా, అలుపు తెలియకుండా పాటలు పాడుకునే సంప్రదాయమూ ఉంది. అందుకనే ఏరువాక పాటలు, నాగలి పాటలకి మన జానపద సాహిత్యంలో గొప్ప ప్రాముఖ్యత ఉంది. జ్యేష్ఠ మాసంలో మొదలయ్యే నైరుతి రుతుపవనాల ప్రభావం ఇంచుమించు భారతదేశమంతటా ఉంటుంది. మన దేశంలోని దాదాపు 80 శాతం వర్షపాతం ఈ నైరుతి వల్లనే ఏర్పడుతుంది. కాబట్టి ఈ ఏరువాక పౌర్ణమిని దేశమంతటా జరుపుకుంటారు. పున్నమి నాడు పూజలు చేయడం వల్ల ఆ సంవత్సరం అంతా పంటలు సమృద్ధిగా పండుతాయని అన్నదాతలు విశ్వసిస్తారు.

రైతన్నలకు మంత్రి నారా లోకేష్ ఏరువాక పౌర్ణమి శుభాకాంక్షలు.

తెలుగు రాష్ట్రాల్లోని రైతన్నలందరికీ రాష్ట్ర ఐటీ, విద్యాశాఖల మంత్రి నారా లోకేష్ ఏరువాక పౌర్ణమి శుభాకాంక్షలు తెలిపారు. వ్యవసాయ పనులను ప్రారంభిస్తూ ప్రకృతిని దైవంగా భావించి భూమిని పూజించే సంప్రదాయం మనదని పేర్కొన్నారు. వర్ష ఋతువు ఆరంభమయ్యే జ్యేష్ఠ పౌర్ణమి నాడు భూమిని పూజించడమే గాక వ్యవసాయానికి ఆధారమైన పశుసంపద రోగాల బారిన పడకుండా అన్నదాతలు సంప్రదాయ కార్యక్రమాలను నిర్వహిస్తారని తెలిపారు.

# స్థానిక సమరానికి సై

## సన్నద్ధమవుతున్న ప్రభుత్వం
## రాజకీయ పార్టీల సమాయత్తం
## బీసీ రిజర్వేషన్లపై స్పష్టత కరువు




హైదరాబాద్ నివాస్ న్యూస్ జూన్ 10

జూన్ 10 స్థానిక సంస్థల ఎన్నికలను నిర్వహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం సన్న ద్ధం అవుతోంది. ఇప్పటికే ప్రభుత్వం అధికారులకు ఆదే శాలు జారీ చేసినట్లు సమాచారం. కాగా రాష్ట్ర ప్రభు త్వం స్థానిక సంస్థల ఎన్నికలను ఎప్పుడు నిర్వహిం చినా ఎదుర్కొనేందుకు అన్ని రాజకీయ పార్టీలు సైతం సమాయత్తం అవుతున్నాయి. ఇటీవల మున్సిపాలిటీలు, మున్సిపల్ కార్పొరేషన్ల పరిధిలో డీలిమిటేషన్ ప్రక్రియ పూర్తి చేసిన ప్రభుత్వం దాన్ని అధికారికంగా ప్రకటిం చేందుకు నిర్ణయించింది. మున్సిపాలిటీల్లో వార్డుల పున ర్విభజన ప్రక్రియ దాదాపుగా పూర్తి కావడంతో స్థానిక సంస్థల ఎన్నికలపై దృష్టి సారించాలనే అభిప్రాయానికి ప్రభుత్వం వచ్చినట్లు స్పష్టంగా తెలుస్తోంది. ఇప్పటికే పంచాయతీ ఎన్నికలకు సంబంధించిన ప్రక్రియను ప్ర భుత్వం దాదాపుగా పూర్తి చేసింది. ఎన్నికల అధికారు లకు శిక్షణ కార్యక్రమాలు పూర్తి కాగా బ్యాలెట్ బాక్సులు తదితర సామగ్రి కూడా జిల్లాలకు చేరుకుంది. ఈక్ర మంలో త్వరలో స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు ప్రభుత్వం పూర్తి స్థాయిలో సన్నద్ధమవుతుందని వినిపిస్తోంది. అయితే మున్సిపల్ ఎన్నికలు జరిగినతర్వాతే పంచాయతీ ఎన్నికలను నిర్వహిస్తారని కూడా మరో వై పు చర్చలు జోరందుకున్నాయి. మొత్తంగా ఆప్రక్రియ లను పూర్తి చేసేందుకు అధికార యంత్రాంగం కూడా సిద్ధంగా ఉంది.

బీసీ రిజర్వేషన్లపై కానరాని స్పష్టత...

రాష్ట్ర ప్రభుత్వం మున్సిపల్, పంచాయతీ ఎన్నికలకు సిద్ధపడుతుండటంతో బీసీ రిజర్వేషన్ల సంగతి ఏంటని ప్రశ్నలు ఉత్పన్నమవుతున్నాయి. ఇప్పటికే రాష్ట్రంలో బీ సీ కుల గణన చేపట్టిన రేవంత్ సర్కార్ కేంద్ర ప్రభు త్వం ఆమెదం కోసం ప్రతిపాదనలను పంపింది. బీసీల కు 42శాతం రిజర్వేషన్లు కూడా రాష్ట్ర ప్రభుత్వం ఖరా రు చేసింది. అయితే ప్రభుత్వం 42శాతం రిజర్వేషన్ల ను బీసీలకు ప్రతిపాధించినందున అది స్థానిక సంస్థ ల ఎన్నికలకు కూడా వర్తిస్తుందా.? అన్న సందేహాలు తలెత్తుతున్నాయి. ప్రభుత్వాలు 42శాతం రిజర్వేషన్లు బీ సీలకు అమలు చేస్తున్నట్లు ప్రకటిస్తే అందుకు పంచా యతీలు, మున్సిపాలిటీల్లోను ఆశావహులు సన్నద్ధం కా వాల్సి ఉంటుంది. అయితే బీసీ రిజర్వేషన్లపై స్పష్టత ఇచ్చిన తర్వాతనే ఎన్నికలకు వెళ్లాలనే డిమాండ్ సైతం వినిపిస్తోంది.

జిల్లాలో 306పంచాయతీలు..

మంచిర్యాల జిల్లాలో మున్సిపాలిటీల డీలిమిటేషన్ తర్వాత పంచాయతీల సంఖ్య 306కు పరిమితమైంది. గతంలో 311గ్రామ పంచాయతీలు ఉండగా 5 పంచా యతీలు హాజీపూర్ మండలం, వేంపల్లి, ముల్కల్ల, గు డిపేట, చందరనాపూర్, నర్సింగాపూర్, పంచాయతీల ను మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్‌లో విలీనం చే సారు. దీంతో పంచాయతీల సంఖ్య 306కు ఫైనల్ అ య్యింది. అలాగే ఆయా పంచాయతీల పరిధిలో 101 క్ల స్టర్లుగా విభజించారు. జిల్లాలో మూడు విడతల్లో పం చాయతీ ఎన్నికలను నిర్వహించాలని ప్రతిపాదించిన ప్పటికీ రెండు విడతల్లోనే పూర్తి చేసేలా రాష్ట్ర ఎన్ని కల సంఘం చర్యలు చేపట్టినట్లు సమాచారం. జిల్లాలో ని 101క్లస్టర్లకు ఒక్కో క్లస్టర్ ఇద్దరు చొప్పున అధికారు లను నియమించి శిక్షణ అందజేశారు.

పంచాయితీలు, వార్డుల వివరాలు...

జిల్లాలో పంచాయతీలు-306,

వార్డులు. -2,680

ఓటర్లు-3,76,853

పోలింగ్ కేంద్రాలు-2,680

బ్యాలెట్ బాక్సులు-3,777

# పాఠ్యపుస్తకాల పంపిణీకి సర్వం సిద్ధం

నివాస్ న్యూస్ ప్రతినిధి

పాడేరు: 2025-26 విద్యా సంవత్సరం ప్రారంభమవుతున్న తరుణంలో అల్లూరి జిల్లాలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలకు పాఠ్యపుస్తకాలు నోట్స్ పుస్తకాలను సరఫరా చేసేందుకు జిల్లా విద్యాశాఖ యంత్రాంగం చర్యలు చేపట్టింది. ఇప్పటికే జిల్లాలోని పాడేరు, రంపచోడవరం డివిజన్లో ఉన్న 22 మండలాలలో ఉన్న ప్రభుత్వ పాఠశాలలకు పుస్తకాలు పంపిణీకి సర్వం సిద్ధం చేశారు. అల్లూరి జిల్లాలోని వివిధ యాజమాన్యాల కింద నిర్వహించబడుతున్న ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలు 2,551 అప్పర్ ప్రైమరీ పాఠశాలలు 91 ఉన్నత పాఠశాలలు 271 ఉన్నాయి. వీటిలో ఈ విద్యా సంవత్సరానికి గాను విద్యాభ్యాసం చేయనున్న విద్యార్థిని విద్యార్థులు 1 లక్ష,69 వేల 175 మంది ఉన్నారు.



ఇందులో 82,757 మంది బాలురు 86,418 మంది బాలికలు ఉన్నారు. 6వ తరగతి నుంచి నుంచి ఇంటర్మీడియట్ వరకు అన్ని తరగతుల విద్యార్థులకు నోట్స్ పుస్తకాలను సరఫరా చేస్తున్నారు. ఈ మేరకు 6,7 తరగతుల విద్యార్థిని విద్యార్థులకు 8 చొప్పున నోట్స్ పుస్తకాలు, ఎనిమిదవ తరగతి విద్యార్థులకు 10, 9 తరగతి విద్యార్థిని విద్యార్థులకు 12, 10వ తరగతి విద్యార్థిని విద్యార్థులకు 14 చొప్పున నోట్స్ పుస్తకాలు సరఫరా చేసేందుకు అధికారులు చర్యలు తీసుకున్నారు. 1 నుంచి 5 తరగతుల విద్యార్థులకు నోట్స్ పుస్తకాలకు బదులుగా వర్క్ బుక్స్ పంపిణీ చేస్తున్నారు. ఈ ఏడాది ఒకటవ తరగతిలో చేరే పిక్టోరియల్ డిక్షనరీ (బొమ్మల పుస్తకం) 6వ తరగతికి వచ్చే విద్యార్థిని విద్యార్థులకు 11 వేల 075 ఆక్స్ఫర్డ్ డిక్షనరీలు పంపిణీ చేయనున్నారు.

# బింగినపల్లి గంగమ్మ గుడిలో చండీయాగం విజయవంతం

## భారీ సంఖ్యలో తరలివచ్చిన భక్తులు నూతన మండపం నిర్మించిన సందర్భంగా చండీయాగం కార్యక్రమం గంగమ్మ తల్లి దేవస్థానం కమిటీ సభ్యులు

సింగరాయకొండ నివాస్ న్యూస్ ప్రతినిధి ప్రకాశం జిల్లా సింగరాయకొండ మండలం బింగినపల్లి గ్రామంలో వెలసి ఉన్న శ్రీ గంగమ్మ తల్లి దేవస్థానం ప్రాంగణంలో మంగళవారం నాడు ఆలయ కమిటీ సభ్యులు ఆధ్వర్యంలో మరియు యాదవ రాజుల కుల పెద్ద అయినటువంటి నూకసాని శ్రీనివాసులు ఆధ్వర్యంలో చండీయాగం కార్యక్రమం విజయవంతముగా నిర్వహించినారు ఈ కార్యక్రమానికి గ్రామంలో ఉండే ప్రతి ఒక్కరు ప్రత్యేకంగా ఆహ్వానితులేనని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు దేవస్థానం పూజారి శ్రీ మన్నూరి సీనయ్య పంతులు మరియు వారి కుమారుడు మరో ముగ్గురు పురోహితులు కలసి చండీయాగం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించినారు, శ్రీ గంగమ్మ తల్లి విగ్రహానికి పూల అలంకరణతో పట్టు వస్త్రాల తో అమ్మవారికి కనులారా ప్రత్యేక అలంకరణ కార్యక్రమం ఆలయ పూజారి శ్రీ మన్నూరి సీనయ్య పంతులు మరియు వారి మిత్రబృందం అమ్మవారి విగ్రహానికి పూల అలంకరణ కార్యక్రమం ఘనంగా నిర్వహించినారు, గ్రామ పంచాయతీ పరిధిలో ఉండే ప్రజలే కాకుండా ఇతర గ్రామాల నుంచి కూడా వారి వారి బంధుమిత్రులు శ్రేయోభిలాషులు స్నేహితులు అమ్మవారి భక్తులు అధిక సంఖ్యలో ఈ చండీయాగం కార్యక్రమానికి వచ్చి విజయవంతం చేసినారు, మంగళవారం నాడు శ్రీ గంగమ్మ తల్లి దేవస్థానం ప్రాంగణంలో చండీయాగం కార్యక్రమం విజయవంతముగా నిర్వహించినారు, ప్రధానంగా ఆలయ పూజారి మన్నూరి సీనయ్య పంతులు ఆధ్వర్యంలో వారి పెద్ద కుమారుడు సమక్షంలో మరియు మరో ముగ్గురు పురోహితులు చండీ యాగానికి సంబంధించిన పూజా పునస్కారాలు వేదమంత్రాలతో సుమారు 700 రకాలకు సంబంధించిన మంత్రాలు ఈ చండీయాగం కార్యక్రమంలో ఇక్కడికి వచ్చిన పురోహితులు ఆలయ భక్తులు గ్రామ ప్రజలు కుల పెద్దల సమక్షంలో ప్రతి ఒక్కరికి అర్థమయ్యే విధంగా వేదమంత్రాలు చదివి గంగమ్మ తల్లి దేవస్థానం ప్రాంగణంలో చండీయాగం కార్యక్రమం విజయవంతంగా నిర్వహించడం జరిగింది,

అనంతరం సుమారు 600 మందికి పైగానే అన్నదాన కార్యక్రమం కూడా ఏర్పాటు చేసినారు ఈ కార్యక్రమానికి ప్రతి ఒక్కరూ ప్రత్యేక ఆహ్వానితులేనని కమిటీ సభ్యులు మరియు కుల పెద్ద గ్రామ పెద్దలు తెలిపారు, ప్రధానంగా చండీయాగం కార్యక్రమంలో పురోహితుల సమక్షంలో చండీయాగానికి సంబంధించిన యాగం ఏర్పాటుచేసిన నాలుగు దిశల ప్రాంగణంలో ఐదుగురు దంపతులు అమ్మవారి సన్నిధానంలో పూజా కార్యక్రమాలు విజయవంతం చేశారు ఈ కార్యక్రమానికి స్థానికుడు ప్రముఖ వైద్య నిపుణులు మరియు ఆంకాలజిస్ట్ ఎన్నారై హాస్పిటల్ వైద్యుడు డాక్టర్ నూకసాని సుబ్బారావు ఆయన సతీమణి అనిలా ముఖ్య అతిథులుగా హాజరైనారు, అదేవిధంగా తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు స్థానికుడు ఆంధ్రప్రదేశ్ టూరిజం మరియు డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ డాక్టర్ నూకసాని బాలాజీ ఈ కార్యక్రమంలో ప్రత్యేకంగా పాల్గొన్నారు,

అదేవిధంగా బింగినపల్లి గ్రామ నివాసి ప్రకాశం జిల్లా కొండేపి నియోజకవర్గం ఏఎంసి మాజీ వైస్ చైర్మన్ తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు పులి వీర ప్రసాద్ యాదవ్ ఆయన సతీమణి అంజలీదేవి ఈ చండీయాగం కార్యక్రమంలో వీరి దంపతులు ప్రత్యేకంగా పాల్గొన్నారు, అదేవిధంగా గ్రామ నివాసి పిగిలి ప్రభాకర్ రావు ఆయన సతీమణి ప్రసన్న, అదేవిధంగా స్థానికుడు గ్రామ నివాసి నూకసాని శివ కోటయ్య యాదవ్ ఆయన సతీమణి రవణమ్మ దంపతులు ఈ చండీయాగం కార్యక్రమంలో ప్రత్యేకంగా పాల్గొన్నారు, యాదవ ప్రముఖుడు గ్రామ యాదవ రాజుల కుల పెద్ద అయినా నూకసాని శ్రీనివాసులు ఆయన సతీమణి ఈ చండీయాగం





కార్యక్రమానికి గ్రామ కుల పెద్ద దంపతుల ఆధ్వర్యంలో ఆలయ కమిటీ సభ్యుల సమక్షంలో గ్రామ ప్రజల మధ్య శ్రీ గంగమ్మ తల్లి దేవస్థానం ప్రాంగణంలో మంగళవారం నాడు నూతనముగా చండీయాగం కార్యక్రమం విజయవంతముగా నిర్వహించడం జరిగిందని గ్రామ ప్రజలు మరియు ఆలయ కమిటీ సభ్యులు ప్రత్యేకంగా హర్షం వ్యక్తం చేస్తున్నారు

ఏది ఏమైనాప్పటికీ ఒక్క బింగినపల్లి గ్రామం నుంచే కాకుండా, ఇతర గ్రామాల నుంచి కూడా భక్తులు అధిక సంఖ్యలో ఇక్కడికి తరలివచ్చి శ్రీ గంగమ్మ తల్లి దేవస్థానం ప్రాంగణంలో చండీయాగం కార్యక్రమానికి పాల్గొని అమ్మవారి కరుణ కటాక్షాలు భక్తులకు కొండంత అండగా సంకల్పం నెరవేరింది ఈ కార్యక్రమం విజయవంతంగా పూర్తి కావడంతో ఇటు గ్రామ ప్రజలతో పాటు ఇతర గ్రామాల నుంచి వచ్చిన భక్తులు కూడా, ప్రత్యేకంగా ఆలయ కమిటీ సభ్యుల కు మరియు యాదవ రాజుల కుల పెద్ద కు గ్రామ యాదవ రాజుల పెద్దలకు అమ్మవారి భక్తులకు ప్రజలకు ప్రత్యేకంగా హర్షం వ్యక్తం చేస్తున్నారు

# నేడే పొదిలి పట్టణంలో వైయస్ జగన్మోహన్ రెడ్డి రైతు పోరుబాట కార్యక్రమం విజయవంతం చేయండి భారీ సంఖ్యలో కార్యకర్తలు నాయకులు తరలిరండి : మాజీ మంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్

సింగరాయకొండ.నివాస్ న్యూస్ ప్రతినిధి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధినేత మాజీ ముఖ్యమంత్రివర్యులు శ్రీ వైయస్ జగన్మోహన్ రెడ్డి, బుధవారం నాడు ప్రకాశం జిల్లా పొదిలి పట్టణంలో సుమారు 9:30 గంటల సమయంలో ఆయన వస్తున్న సందర్భంగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు ప్రజలు అభిమానులు అధిక సంఖ్యలో తరలిరావాలని, రాష్ట్ర మాజీ మంత్రివర్యులు పీఏసీ సభ్యులు కొండపి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త డాక్టర్ ఆదిమూలపు సురేష్ పిలుపునిచ్చారు, ప్రధానంగా కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రైతుల సమస్యలు పూర్తిస్థాయిలో అధికార పార్టీ నేతలు పట్టించుకోకపోవడంతో రైతుల పండించిన పంటకు గిట్టుబాటు ధర లేక పండించిన పంటకు, దిగుబడి రాక, తెచ్చిన అప్పులు వడ్డీతో సహా అధిక సంఖ్యలో పేరుకుపోవడంతో, రైతులు ఆత్మహత్యలు చేసుకునే దుస్థితి ఏర్పడిందని, పండించిన పంటకు ధర కల్పించి రైతులకు అనుకూలంగా ధరల స్థిరీకరణ నిధి ఏర్పాటు చేసి యావత్తు రైతాంగాన్ని ఆదుకునే దిశగా ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి మంగళవారం నాడు మాజీ



ముఖ్యమంత్రి శ్రీ వైయస్ జగన్మోహన్ రెడ్డి పొదిలి పట్టణంలో టుబుకో కంపెనీ వద్ద రైతు పోరుబాట కార్యక్రమానికి వస్తున్న సందర్భంగా రైతులకు అనుకూలంగా రైతు పండించిన పంటకు గిట్టుబాటు ధర కల్పించి ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి రైతులకు న్యాయం జరిగేంత వరకు పోరాటం చేసే విధంగా ఆయన వస్తున్న సందర్భంగా కార్యక్రమానికి రైతులు కార్యకర్తలు నాయకులు ప్రజలు అధిక సంఖ్యలో తరలిరావాలని రాష్ట్ర మాజీ మంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్ మంగళవారం నాడు ఆయన పిలుపునిచ్చారు ఈ కార్యక్రమం విజయవంతం చేయాలని ప్రతి కార్యకర్తకే నాయకుడికి ప్రజలకు ఆయన ప్రత్యేకంగా పిలుపునిచ్చారు

# బాల్య వివాహాల నివారణపై అవగాహన

చాపాడు (కడప) నివాస్ న్యూస్ ప్రతినిధి బాల్య వివాహాల జరగకుండా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సోమాపురం సచివాలయు, అంగన్వాడీ సిబ్బంది వెూద్రాయపల్లె లో మంగళవారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా జిఎంఎస్ కే లక్ష్మీకళ మాట్లాడుతూ బాల్య వివాహాలు ఒక సాంఘిక దురాచారం అన్నారు. బాల్య వివాహాలు చట్టరిత్యా నేరమన్నారు. బాలికల విద్య, రక్షణ, ఆరోగ్యం అభివృద్ధికి ఆటంకమే కాకుండా వారి కలలను సాకారం చేసుకునే అవకాశాలను దూరం చేస్తుందన్నారు.



బాల్య వివాహాలకు వ్యతిరేకంగా సాధ్యమైన ప్రతి ప్రయత్నం చేయాలన్నారు. సమాజంలో బాల్య వివాహాలు జరగకుండా చూడాలన్నారు.

# తమన్నా తళుకు బెళుకులు.. చూస్తూ ఉండిపోవాల్సిందే..!



మిల్కీ బ్యూటీ తమన్నా బాలీవుడ్ మూవీ చంద్ స రోషన్ చెహ్రా సినిమాతో తెరంగేట్రం చేయగా శ్రీ సినిమాతో తెలుగు తెరకు పరిచయమైంది. ఆ తర్వాత రెండేళ్లు తమిళ సినిమాల్లో నటిస్తూ వచ్చిన అమ్మడు మళ్లీ హ్యాపీడేస్ తో తెలుగులో నటించింది. హ్యాపీడేస్ సూపర్ హిట్ అవడంతో తమన్నాకి టాలీవుడ్ లో సూపర్ క్రేజ్ ఏర్పడింది. ఇక అక్కడ నుంచి ముందు యువ హీరోలతో నటించి ఆ తర్వాత స్టార్ ఛాన్సులు అందుకుంది అమ్మడు. సినిమాల్లోకి ఎంట్రీ ఇచ్చి దాదాపు 20 ఏళ్ల కావొస్తున్నా ఇప్పటికీ యువ హీరోయిన్స్ కి పోటీ ఇస్తూ వరుస సినిమాలు చేస్తుంది తమన్నా. కేవలం హీరోయిన్ గానే కాదు అమ్మడు స్పెషల్ సాంగ్స్ కి కేరాఫ్ అడ్రెస్ గా మారింది. హీరోయిన్స్ లో కొద్దోగొప్పో డ్యాన్స్ చేస్తూ అలరించే తమన్నాతో జోడీ కట్టేందుకు స్టార్స్ కూడా ఆసక్తి చూపించారు. స్టార్ హీరోలతోనే కాదు సీనియర్ స్టార్స్ తో కూడా తమన్నా జత కట్టింది. చిరంజీవి నాగార్జున వంటి స్టార్స్ తో కూడా తమన్నా నటించింది. ఇప్పటికీ ఓ పక్క సీనియర్ ఫస్ట్ బెస్ట్ ఆప్షన్ గా తమన్నా తన సత్తా చాటుతుంది. మరోపక్క యువ హీరోలతో కూడా కలిసి చేసేందుకు ఇంట్రెస్ట్ చూపిస్తుంది. తెలుగుతో పాటుగా తమిళ హిందీ పరిశ్రమల్లో కూడా తమన్నా సూపర్ క్రేజ్ తెచ్చుకుంది.

# అతని ప్రవర్తనతో చాలా భయపడ్డా!

ప్రతీ ఇండస్ట్రీలో హీరోయిన్లకు కొన్ని నియమాలుంటాయని, అవి అన్ని చోట్లా ఒకేలా ఉండవని ప్రముఖ నటి మాళవికా మోహనన్ తెలిపింది. ప్రతీ ఇండస్ట్రీలో హీరోయిన్లకు కొన్ని నియమాలుంటాయని, అవి అన్ని చోట్లా ఒకేలా ఉండవని ప్రముఖ నటి మాళవికా మోహనన్ తెలిపింది. సౌత్ లో కనిపించాలంటే హీరోయిన్ మరీ సన్నగా ఉండకూడదని, అలా ఉంటే తప్పని శరీరాకృతి విషయంలో తాను ఎన్నో ఛాలెంజెస్ ఎదుర్కొన్నట్టు మాళవికా తెలిపింది. ఒకప్పుడు తనపై ఎన్నో విమర్శలు వచ్చాయని మాళవిక వెల్లడించింది. గతంలో తనపై వచ్చిన విమర్శలు తనను ఎంతగానో బాధించాయని చెప్తూ తనకు ఎదురైన ఓ చేదు అనుభవాన్ని మాళవిక బయటపెట్టింది. ఒకరోజు రాత్రి తాను ఫ్రెండ్స్ తో కలిసి ముంబైలోని లోకల్ ట్రైన్ లో జర్నీ చేశానని, ఆ జర్నీ టైమ్ లో తనని ఒకతని ప్రవర్తన చాలా భయపెట్టిందని మాళవికా మోహనన్ తెలిపింది. మరో సినిమాను ఓకే చేసిన ప్రభాస్ జర్నీ చేస్తున్న టైమ్ లో ఆ కంపార్ట్మెంట్లో తను, తన స్నేహితులు తప్ప ఎవరూ లేరని, ఆ టైమ్ లో ఒకతను తమ కంపార్ట్మెంట్ లోకి వచ్చేందుకు ట్రై చేశాడని, అక్కడున్న గ్లాస్ డోర్ నుంచి తొంగిచూస్తూ ముద్దిస్తావా అని సైగలు చేశాడని, అతని ప్రవర్తన తనను, తన ఫ్రెండ్స్ ను భయపడేలా చేసిందని, ఆ టైమ్ లో అసలేం చేయాలో అర్థం కాలేదని మాళవిక వెల్లడించింది. అలా భయపడుతూ ఉండగా ట్రైన్ మరో స్టేషన్ కు వచ్చిందని, అక్కడ తమ కంపార్ట్మెంట్ లోకి మరికొంత మంది వచ్చాక తమ భయం మొత్తం పోయిందని మాళవిక తెలిపింది. ఇక హీరోయిన్ లుక్స్ విషయంలో కూడా మాళవిక మాట్లాడింది. కొంచెం బరువు పెరిగి నార్త్ లో సినిమా చేయాలనుకుంటే అక్కడ ఛాన్సులు రావని, నార్త్ సినిమా కోసం కొంచెం సన్నబడి తిరిగి సౌత్ కు వస్తే ఇక్కడ బొద్దుగా ఉంటేనే బావుంటావంటారని మాళవిక తనకు ఎదురైన అనుభవాలను చెప్పుకొచ్చింది. దీంతో ఇండస్ట్రీలోకి వచ్చిన కొత్తల్లో కన్ఫ్యూజ్ అయ్యానని, తర్వాత మెల్లిగా సిట్యుయేషన్స్ అర్థమయ్యాయని ఏదేమైనా ఫిట్‌గా, హెల్తీగా ఉండాలని డిసైడ్



అయినట్టు అమ్మడు తెలిపింది. తన కెరీర్ స్టార్టింగ్ లో సన్నగా ఉన్నానని ఎంతోమంది ట్రోల్ చేశారని, ఆ తర్వాత కొంచెం లావు అయ్యేసరిగా అప్పుడు కూడా తనను విమర్శించారని చెప్పిన మాళవిక దక్షిణాది హీరోయిన్లు ఎక్కువగా బొడ్డు మీదనే ఫోకస్ చేస్తారని, సోషల్ మీడియాలో కూడా బొడ్డు కనిపించేలా దిగిన ఫోటోలనే షేర్ చేస్తారని సంచలన వ్యాఖ్యలు చేసింది మాళవిక.

# హైబ్రిడ్ పిల్లతో అందుకే అందరికీ ఇబ్బంది!

సాయి పల్లవిని సినిమాకు ఒప్పించాలంటే ఎంత కష్టమవుతుంది? అన్నది ఓ సందర్భంలో చందు మొండేటి ఎంతో ఓపెన్ గా చెప్పిన సంగతి తెలిసిందే. సాయి పల్లవిని సినిమాకు ఒప్పించాలంటే ఎంత కష్టమవుతుంది? అన్నది ఓ సందర్భంలో చందు మొండేటి ఎంతో ఓపెన్ గా చెప్పిన సంగతి తెలిసిందే. ఆమెతో కలిగిన అనుభవాన్ని చందు రివీల్ చేసాడు. ఆ సమయంలో కథ, పాత్రల విషయంలో సాయిపల్లవి రెయిజ్ చేసే డౌట్లు మామూలుగా ఉండవు..ఆమెతో ఎవరు సినిమా తీయాలన్నా? ఒప్పించాలన్నా వాళ్లకు చుక్కలు కనిపిస్తాయన్నారు. సాయి పల్లవిని ఒప్పించడం అంటే? ఏ డైరెక్టర్కి అయినా ఓ సవాల్ గానే ఉంటుందని తన అనుభవాన్ని చెప్పే ప్రయత్నం చేసారు. తాజాగా సాయి పల్లవి కథలను ఎలా ఎంచుకుంటుందో రివీల్ చేసింది ఎలాటి పాత్రలోనైనా దాని లోతెంత అని చూస్తా. ఆ పాత్రలో బరువైన భావోద్వేగం ఉందా? లేదా? అన్నది ఎక్కువగా చూస్తా. దాని మీద నాలో నేనే విశ్లేషణ చేసుకుంటా. నటిస్తే ఎలా ఉంటుంది అన్నది మాత్రం సీరియస్ గా ఆలోచన చేస్తా. అన్నది తర్వాత సంగతి ఆ పాత్ర ద్వారా ప్రేక్షకుల్లో ఎంత వరకూ గుర్తింపు వస్తుందన్నది చూసుకుంటా. ఎందుకంటే ప్రేక్షకులకు నిజాయితీగల కథలు మాత్రమే చెప్పాలి. ఏ పాత్ర పోషించినా అందులో భావోద్వేగానికి ప్రేకేక్షకులు కనెక్ట్ అవ్వాలి. అలా కనెక్ట్ కాలేనప్పుడు ఎంత గొప్ప పాత్ర పోషించినా అది వృద్ధా ప్రయత్నమే అవుతుంది. అవార్డుల కన్నా ప్రేక్షకుల ప్రేమను గెలుచు కోవడం అన్నది గొప్ప విషయం. కానీ.. అవార్డుల గురించి ఎప్పుడు ఆలోచించను. ప్రేక్షకుల మెప్పు తర్వాత అవార్డులు వస్తే దాన్ని బోనస్ గా మాత్రమే భావిస్తాను. అలా అవార్డులకు రెండో ప్రాధాన్యత ఇస్తానని తెలిపింది. సాయిపల్లవి అందుకే తక్కువ సినిమాలు చేయగల్గింది. నటిగా తనకంటూ కొన్ని పరిమితులు విధించుకుని కొనసాగుతుంది. ప్రకటనల్లో కనిపించదు...గ్లామర్ పాత్రలకు దూరంగా ఉంటుంది. కోట్లు ఇస్తామన్నా నో ఛాన్స్ అంటూ రిజెక్ట్ చేస్తుంది

నివాస్ సినిమా న్యూస్

# ది పర్ఫెక్ట్ బోల్డ్ బ్యూటీ..!



శ్రీదేవి కూతురు జాన్వి కపూర్ బోల్డ్ ఇమేజ్ సంపాదించేందుకు బాగానే కష్టపడుతుంది. సినిమాల ఫలితాలు ఎలా ఉన్నా సరే రెగ్యులర్ గా తన లేటెస్ట్ ఫోటో షూట్స్ తో తన మీద ఫోక మిస్ అవకుండా చేస్తుంది. అందుకే రోజు ఒక కొత్త అవతారంలో కనిపిస్తుంది. గ్లామర్ షోలో తనకంటూ ఒక ప్రత్యేక ఉందంటూ ఆమె చేస్తున్న స్కిన్ షో చూస్తేనే అర్థమవుతుంది. మడి కట్టుక్ కూర్చుంటే అవకాశాలు కష్టమే అందుకే గ్లామర్ గేట్లు పూర్తిగా ఎత్తేసి తన అందాలతో అలరించేస్తుంది